




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

గురువారం 06 నవంబర్ 2025


## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో

# పాల్గొన్న ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

- కాంగ్రెస్ అభ్యర్థి అఖండ విజయం ఖాయమని ధీమా





2లో

## ప్రభుత్వ నిబంధనలు పాటించే

# మిల్లర్లకుకు మాత్రమే ధాన్యాన్ని పంపించాలి

-జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి







ఖమ్మం (సూర్య బ్యూరో):
జిల్లా కలెక్టర్, ఖమ్మం ఆదేశముల మేరకు కల్లూరు మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను మేనేజర్ జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ తో పాటు తనిఖీ చేసి ప్రభుత్వం సూచించిన ఎఫ్ ఏ క్యూ నిభందనలను పాటిస్తూ, ధాన్యం కొనుగోలు చేసి సంభందిత (ట్యాగ్ చేయబడిన) మిల్లులకు మాత్రమే పంపాలని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ లను ఆదేశించారు. అలాగే వాతావరణ

2లో

## హర హర మహాదేవ శంభో శంకర

# ఓం నమశ్శివాయ



- అయ్యప్ప క్షేత్రంలో కోటి దీపోత్సవం
-బాబా మందిరంలో జ్యోతిర్లింగార్చన పల్లకి సేవ
-భక్తులతో పోటెత్తిన శివాలయాలు దేవాలయాలు

4లో





# ఎంపీ వద్దిరాజు మైనారిటీలకు భరోసా





ఖమ్మం (సూర్య బ్యూరో):
తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హయాంలో మైనారిటీల సంక్షేమం, భద్రత, సముద్ధరణకు సముచిత ప్రాధాన్యతనివ్వడంతో సుఖ సంతోషాలతో జీవించారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.మహమూద్ అలీకి ఉప ముఖ్యమంత్రి పదవితో పాటుగా హోం మంత్రిత్వ శాఖనిచ్చి గౌరవించారని,నిన్న గాక మొన్న అజారుద్దీన్ ను మంత్రిమండలిలోకి తీసుకుని మైనారిటీ శాఖను కట్టబెట్టారన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎంపీ రవిచంద్ర బుధవారం రాత్రి యూసఫ్ గూడ డివిజన్ లక్ష్మీనరసింహా నగర్ లో ముస్లిం మైనారిటీలకు చెందిన పలువురి నివాసాలకు వెళ్లి బీఆర్ఎస్ కు సంపూర్ణ మద్దతునివ్వాలని కోరారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మైనారిటీల ఉన్నతికి బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలు,కార్యక్రమాల గురించి వారికి వివరించారు.ఉర్దూలో ప్రచురించిన కరపత్రాలు అందజేసి, నమూనా ఈవీఎంలో 3వ నంబరులో ఉన్న బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటేసి గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.ముస్లిం ప్రముఖులు షబ్బీర్,కైసర్,ఫయీామ్,సలీం, ఇమ్రాన్,అస్లాం,సమీ,ఆజామ్,వాజీద్, ఇబ్రహీం,ఖాన్ మహ్మద్ ఖాన్,ముస్తాక్, మహ్మద్ , ఇస్మాయిల్,సర్వర్, మహబూబ్,మహిళలు తన దృష్టికి తెచ్చిన అంశాల పట్ల ఎంపీ వద్దిరాజు సానుకూలంగా స్పందించారు.కాంగ్రెస్ నాయకుల మాదిరిగా బీఆర్ఎస్ మాటలు చెప్పదని,అన్ని వర్గాల వారికి మేలు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందన్నారు.రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావులను నోటికొచ్చినట్టు తిడుతూ ముఖ్యమంత్రి పదవికున్న గౌరవానికి మచ్చ తెస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.రేవంత్ రెడ్డి హామీలివ్వడమే తప్ప ఏ ఒక్కటి అమలు చేయడం లేదని,పేదలు, మైనారిటీలకు మంచి చేయాలనే ఆలోచన ఆయనకు ఇసుమంత కూడా లేదని ఎంపీ రవిచంద్ర విమర్శించారు.ఈ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గోపీనాథ్ 3,500 మంది పేద వారికి డబుల్ బెడ్ రూం ఇండ్లు ఉచితంగా ఇప్పించారని, అభివృద్ధి, సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేశారని వివరించారు.రాజ్యసభ సభ్యుడిగా 2030 వరకు తన పదవీ కాలం ఉందని, కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి అవుతారని, మైనారిటీలకు కొండంత అండగా ఉంటామని ఎంపీ రవిచంద్ర వారికి భరోసానిచ్చారు.ఈ సందర్భంగా మైనారిటీ ప్రముఖులు ఎంపీ వద్దిరాజును శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన వెంట బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వాసాల వెంకటేష్, గుండ్లపల్లి శేషగిరిరావు,పర్వతం సతీష్,పవన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ నిబంధనలు పాటించే మిల్లర్లకుకు మాత్రమే ధాన్యాన్ని పంపించాలి

మొదటిపేజీ తరువాయి

శాఖ సూచనలను పాటిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవలసినదిగా తెలియజేశారు.కల్లూరు మండలములోని మిల్లులను తనిఖీ చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యాన్ని అలసత్వం వహించకుండా త్వరీతగతిన ఆన్-లోడు చేసుకొని అట్టి ధాన్యానన్ని ఓ పి.ఎం.ఎస్ నందు నమోదు చేసియగలరని మిల్లర్లను ఆదేశించారు.ఖమ్మం జిల్లాలోని మొత్తం 326 ధాన్యం కొనుగోలు కేంద్రాలకు గాను 321 కేంద్రాలు ప్రారంభించగా అందులో 5 కేంద్రాల నుండి సుమారు 203 మెట్రిక్ టన్నుల గ్రేడ్ ఏ ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందనీ అట్టి ధాన్యం విలువ రూ.48,49,670/ఉంటుందని తెలిపారు..

## నవంబర్ 7న జాబ్ మేళా నిర్వహణ ....

**-జిల్లా ఉపాధి కల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్**

**-భారత్ హ్యుండాయ్ ప్రై. లిమిటెడ్, ఖమ్మంలో 24 ఖాళీలకు ఉద్యోగాలకై జాబ్ మేళా నిర్వహణ**

ఖమ్మం (సూర్య బ్యూరో):
జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం భారత్ హ్యుండాయ్ ప్రై. లిమిటెడ్, ఖమ్మం నందు సేల్స్ కన్సల్టెంట్స్(మేల్)- 22, సర్వీస్ అద్వయిజర్- 2 ఉద్యోగాలు కల్పించుటకు నవంబర్ 7న శుక్రవారం ఉదయం 10.00 గంటల నుండి మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కొండపల్లి శ్రీరామ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఖమ్మం, మధిర, సత్తుపల్లి, కొత్తగూడెం లలో పని చేసే విధంగా సేల్స్ జిల్లా ఉపాధి కల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్ కన్సల్టెంట్స్ (మేల్) పోస్టుకు ఏదేని డిగ్రీ, టూ వీలర్ డ్రైవింగ్ లైసెన్స్ గల 22 నుండి 30 వయస్సు కలిగిన యువకులు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 18 వేల రూపాయలు ఉంటుందని అన్నారు.సర్వీస్ అద్వయిజర్ ఉద్యోగాల ఖాళీలకు డీజిల్ మెకానిక్/ బిటెక్ మెకానిక్ అర్హత గల 22 నుండి 30 సంవత్సరాల వయస్సు గల యువతీ, యువకులు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 12 వేల రూపాయలు ఉంటుందని తెలిపారు.మొత్తం 24 ఉద్యోగాల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు అర్హత గల యువతీ, యువకులు హాజరు కావాలని, ఇతర వివరాలకు 7036902902 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కాటన్ జిన్నింగ్ ఇండస్ట్రీస్ సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా ఉంది

ఖమ్మం (సూర్య బ్యూరో):
కాటన్ జిన్నింగ్ ఇండస్ట్రీస్ సమస్యల పై రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉన్నదని మన తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సురేంద్రమోహన్ అధ్యక్షులతో మాట్లాడి ప్రభుత్వానికి సహకరించి మంత్రి మాటపై "నిరవధిక బందును" వాయిదా వేయాలని, సమస్యలన్నింటిపై కేంద్ర ప్రభుత్వమునకు పాజిటివ్ గా లేఖ రాశామని, అలాగే వ్యవసాయ శాఖ మంత్రి కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ తో ఫోన్లో మాట్లాడారని, తప్పకుండా మీ సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని తెలంగాణ కాటన్ అసోసియేషన్ వారు పేర్కొన్నారు. బీహార్ ఎలక్షన్లలో బిజీగా ఉన్నందున తొందర్లోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, మంత్రి ని కలవటానికి తెలంగాణ స్టేట్ కాటన్ అసోసియేషన్ డెలిగేట్స్ వస్తే కనిపిస్తానని హామీ ఇచ్చారని సి.సి.ఐ బ్రాంచ్ మేనేజర్లు రాష్ట్ర వ్యాప్తంగా రెండు, మూడు రోజులలో సి.సి.ఐ.కొనుగోలు కేంద్రాలను 75 శాతం ఇండస్ట్రీస్ ఓపెన్ చేస్తామని మిగతావి కేంద్రమంత్రి ఆదేశాలనుసారం తప్పకుండా అన్ని ఇండస్ట్రీస్ ను ఓపెన్ చేస్తామన్నారని ఈ విషయాలపై తెలంగాణ స్టేట్ కాటన్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీతో మాట్లాడిన పిదప రాష్ట్ర ప్రభుత్వముతో కలిసి వెళితేనే మన సమస్యలు పరిష్కారమవుతాయని ల నిరవధిక బందును కొద్ది రోజులు వాయిదా వేసి సమస్యలు పరిష్కారం కానిచో మరల బంద్ కు వెళ్లాలని కమిటీ సభ్యుల అభిప్రాయం మేరకు నేటి నాటి బంద్ ను వాయిదా వేయడమైనది. కాటన్ జిన్నింగ్ ఇండస్ట్రీస్ సభ్యులందరూ గమనించచాలని తెలంగాణ కాటన్ అసోసియేషన్ వారు తెలిపారు.

## కార్తీక పౌర్ణమి సందర్భంగా రాజేశ్వరపురంలో హెూరాహెూరీగా సాగుతున్న కబడ్డీ పోటీలు



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్
కార్తీక పౌర్ణమి సందర్భంగా నేలకొండపల్లి మండలం లోని రాజేశ్వరపురం లో జరుగుతున్న జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు హెూరాహెూరీగా సాగుతున్నాయి. బుధవారం రెండో రోజున



ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ తన్నీరు కృష్ణమూర్తి ప్రారంభించారు.జిల్లా లోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులతో సందడిగా మారింది. పోటీలను తిలకించేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చారు.పలు జట్ల మధ్య పోటీ రసవత్తరంగా మారింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతీ ఏటా అనవాయితీగా గ్రామంలో గ్రామీణ క్రీడలను నిర్వహించటం జరుగుతుందని పేర్కోన్నారు.యువత లో దాగి ఉన్న క్రీడా స్ఫూర్తిని వెలికితీసేందుకు పోటీలు ఉపయోగపడుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎర్రబోయిన నర్సయ్య.అడపాల రామారావు,మాజీ ఉపసర్పంచి చిట్యాల రమేష్,ఇస్లావత్ బాలాజీ,ఎం సుధీర్,పగిళ్ల అశోక్,వెంకన్న,రెడ్డి బోయిన నవీన్,ఎన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

**-కాంగ్రెస్ అభ్యర్థి అఖండ విజయం ఖాయమని ధీమా**



హైదరాబాద్: సూర్య మేజర్ న్యూస్:
జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి బుధవారం..కొల్లూరు డబల్ బెడ్రుమ్ ఏరియాలో కార్నర్ మీటింగ్ లలో పాల్గొన్నారు. ప్రజల వద్దకు వెళ్లి.. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. అన్ని వర్గాలు, అన్ని ప్రాంతాల సంక్షేమానికి తగిన ప్రాధాన్యం ఇచ్చిందని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ రెండూ ఒకటేనని విమర్శించారు. అర్హులందరికీ రేషన్ కార్డులిచ్చి సన్న బియ్యం అందజేస్తున్నామని, ఉచిత విద్యుత్.. తదితర పథకాలతో ఎంతో లబ్ధి కలుగుతోందని ప్రజలకు వివరించారు. జూబ్లీహిల్స్ ప్రజల మద్దతు కాంగ్రెస్ అభ్యర్థికే ఉందని.. ఇక్కడ నవీన్ యాదవ్ అఖండ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి భూపతిరెడ్డి, సీనియర్ నేత సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అసలు దోషులను శిక్షించండి

**- కామ్రేడ్ సామినేని రామారావు దారుణ హత్యకు నిరసనగా మధిరలో సిపియం పార్టీ లో భారీ ర్యాలీ**

**- సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు**





**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**

ఖమ్మం జిల్లా చింతకాని మండలంలో సీపీఎం సీనియర్ నేత, రైతు సంఘం నాయకుడు సామినేని రామారావు హత్యకు గురైన విషయం విదితమే. ఈ హత్యకు నిరసనగా, అసలు దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మధిర పట్టణం లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ మధిర నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ హత్యా రాజకీయాలకు స్వస్తి పలకాలని డిమాండ్ చేశారు. 74 సంవత్సరాల వయసు గల సిపిఎం పార్టీ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఉమ్మడి రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శిగా పనిచేసిన సామినేని రామారావు ను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులే పథకం ప్రకారం హత్య చేయించినట్లు మృతుని భార్య పాతర్లపాడు మాజీ సర్పంచ్ సామినేని స్వరాజ్యం తమ ఫిర్యాదును నందు పేర్కొనగా కనీసం వారిని చర్య తీసుకోకపోగా పైగా కుటుంబ సభ్యులను ఫోనులు ఆధార్ కార్డులు పాన్ కార్డులు బ్యాంక్ అకౌంట్లు విచారణ పేరుతో సేకరిస్తున్నారని, ఈ హత్యను కుటుంబ కలహాల లేదా వ్యక్తిగత ఘర్షణలు కారణంగా జరిగిన హత్యగా చిత్రీకరించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారని అన్నారు. రామారావు హత్య జరిగి ఆరు రోజులు గడుస్తున్నప్పటికీ కుటుంబ సభ్యుల విచారణతో పోలీసులు కాలయాపన చేస్తున్నారన్నారు. రామారావు హత్యకు రాజకీయ కారణాలు తప్ప మరి ఏమీ లేదని పాతరలపాడు గ్రామం ప్రజలంతా ముక్తకంఠంతో చెప్తున్నా భట్టి విక్రమార్క ఆదేశాలు తప్ప వాస్తవాల వైపు పోలీసు కన్నెత్తి చూడకపోవడం వలన అసలైన నేరుస్తున్న పట్టుకోవడంలో జాప్యం జరుగుతుందని విమర్శించారు. మధిర నియోజకవర్గంలో సిపిఎం పార్టీ కార్యకర్తలను (అలవాల శ్రీనివాసరావు ఎర్రబోయిన నాగేశ్వరరావు సామినేని రామారావు) కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు హత్య చేయడం. కేసులను పక్కదారి పట్టించడం తమకు బట్టి విక్రమార్క అండదండలు ఉన్నాయని విర్రవీగడం సహజంగా మారిపోయాయి దీనిని ఇలానే కొనసాగించడం హత్య రాజకీయాలను ప్రోత్సహించటం తప్ప మరి ఏమి అవుతుందని అన్నారు? కానీ సిపిఎం నాయకుల హత్యకు కారణం అయిన ప్రతి ఒక్కరూ బట్టి విక్రమార్క అనుచరులుగా ముందు బాగాన నడవడం అలాంటి వారితో గ్రామ రాజకీయాలు నడిపించడం వాస్తవం కాదా ?అని ప్రశ్నించారు. హంతకులు జైల్లో ఉండాలి కానీ భట్టి విక్రమార్క సహచరులుగా క్యాంప్ ఆఫీస్ చుట్టూ నాయకులుగా చలామణి కావడం ఏమిటని? ప్రశ్నించారు. కాంగ్రెస్ విధానం హత్యలు చేసే వాళ్ళని ప్రోత్సహించడమే అయితే బహిరంగంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ మధిర డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ మడుపల్లి గోపాలరావు మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలపై స్పందిస్తూ పేదలకు అండగా నిలిచే కమ్యూనిస్టు పార్టీలకు హత్యలను దాడులను ఎదుర్కోవడం కష్టమేమీ కాదని అన్నారు. తమకు చట్టంపై గౌరవం ఉందని చట్టరీత్యా నిజమైన హంతకులకు శిక్ష పడేవరకు పలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు మందా సైదులు దివ్వెల వీరయ్య బోనకల్ పార్టీ మండల కార్యదర్శి కీలార్ సురేష్ మధిర పట్టణ కార్యదర్శి పడకంటి మురళి డివిజన్ నాయకులు పాపినేని రామ నర్సయ్య ఎర్రుపాలెం పార్టీ కార్యదర్శి మద్దాల ప్రభాకర్ మల్లారం మాజీ సర్పంచ్ మందడపు ఉపేంద్ర మహిళా సంఘం డివిజన్ నాయకులు సునీత ధనలక్ష్మి గుండ్లపల్లి రమణ తదితరులు పాల్గొన్నారు.

# శాంతి మార్గమే దేవుని మార్గం....

**-బిషప్ డా,,ప్రకాష్ సాగిలి**

**-"నూతన వరవడి దిశగా తెలుగు శ్రీ సభ"**

**-ఘనంగా జూబిలీ 2025 వేడుకలు**





**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

ప్రపంచ దేశాలలో నెలకొన్న ఏసుక్రీస్తు శాంతి మార్గాన్ని బోధింస్తు ఎంతోమంది రోగులను స్వస్థత చేశారని ఖమ్మం పీఠాధిపతులు డాక్టర్ ప్రకాష్ సాగిలి (తండ్రి) ప్రజలను ఉద్దేశించి విత బోధ చేశారు. మండల పరిధిలోనే తనికెళ్ళ గ్రామంలో గల పునీత సెయింట్ అలోసియస్ ఇంగ్లీష్ మీడియం ప్రాథమికపాఠశాల యందు క్రీస్తు జయంతి జూబిలీ 2025 వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. జూబ్లీ వేడుకలను పురస్కరించుకొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రార్థన నృత్యం తో ప్రారంభమై శిలువ ప్రదక్షణ యాత్రను నిర్వహించారు. తెలుగు శ్రీ సభలో మహిళల యొక్క పాత్ర ఏమిటి అదే విధంగా యువత భాగస్వామ్యం ఎలా ఉండాలి అసలు జూబ్లీ 2025 వేడుకలు అంటే ఏమిటి అనే దాన్ని పలు అంశాలపై విచారణ కర్తలు శ్రీ రామదాసు వేమగిరి మేరీ కుమ్మరి కృష్ణారావు వివరించారు. అనంతరం జూబిలీ 2025 వేడుకలకు ముఖ్య అతిథులుగా ఖమ్మం పీఠాధిపతులు మహా ఘన సగిలి ప్రకాష్ డిడి హాజరై ఉపన్యా బోధన చేశారు. క్రీస్తు అన్ని కులాలకు సంబంధించిన శాంతి బోధకుడని ఆయన చూపిన శాంతి మార్గమే ప్రజలకు రక్షణని అన్నారు. వేడుకలో జొన్నలగడ్డ రూబేన్ వల్లమల జోజప్ప రాజేష్ బోస్కో కొరివితో తో తుంపాటి ఆగస్టు వందన సమర్పణ కార్యక్రమం నిర్వహించారు.

# పేదరికం అనుభవిస్తూ ఎంబిబిఎస్ సీటు సాధించిన

**- నెమలి వెంకటేశ్వర్లు - రేణుక కుమార్తె జ్యోత్స్న**

**-అభినందనలు తెలిపి శాలువా కప్పి సన్మానించిన పెద్దలు**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థిని ఎంబీబీ ఎస్ సీటు సాధిం చటంతో గ్రామస్తులు అభినందించారు. బుధవారం విద్యార్థిని ని ఘనంగా సన్మానించారు. నేలకొండపల్లి మండలం లోని రాయగూడెం గ్రామానికి చెందిన నెమలి వెంకటేశ్వర్లు - రేణుక దంపతుల కుమార్తె నెమలి జ్యోత్స్న ప్రభుత్వ ఎంబీబీఎస్ సీటు ను సాధించింది. వ్యవసాయ కూలీ పనులు చేసుకుని జీవనం సాగించి...కూతురు ను కష్టపడి చదివించారు. వారి కష్టం ను వృధా కాకుండా సీటు సాదించింది. 1 నుంచి 4 వరకు స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చదివారు. 5 నుంచి 10 వరకు బెస్ట్ అవెయిల్ బెల్ ద్వారా ఖమ్మం లోని సెంట్ జోసెఫ్స్ స్కూల్ చదివారు. పదో తరగతి లో 10 కు 10 మార్కులు సాధించి ప్రగతి సాధించారు. మండలం లోని సింగారెడ్డిపాలెం గురుకుల బాలికల పాఠశాలలో ఇంటర్ మీడియట్ చదువు పూర్తి చేసి...966 మార్కులు సాధించి ప్రతిభ చూపారు. నీట్ లో రాష్ట్ర స్థాయిలో ఐదు వేల ర్యాంకు సాధించి రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రభుత్వం మెడికల్ కాలేజీలో సీటు సాధించింది. దీంతో గ్రామ పెద్దలు కుటుంబ సభ్యులు బుధవారం ఘనంగా సన్మానించారు. వైద్య అధికారిగా గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నంబూరి రామారావు,సూరేపల్లి రామారావు,సూరేపల్లి ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# 6,8న జరిగే నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయండి

**- ఎస్ సి సి డబ్ల్యూ అదనపు ప్రదాన కార్యదర్శి మిరియాల రంగయ్య**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సింగరేణిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని లేకుంటే సమ్మెకు పిలుపునిస్తామని అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య యాజమాన్యాని హెచ్చరించారు. సింగరేణి గుర్తింపు సంఘం ఎఐటియుసి ఆధ్వర్యంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి కేంద్రంగా నడుస్తున్న సింగరేణిలో కార్మికులు పలు సమస్యలను ఎదుర్కొంటున్నారని వాటిని తక్షణమే పరిష్కారం చేయాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్ లో చాలాకాలంగా ఉన్న డిపెండెంట్ లకు ఉద్యోగ నియామకాల పత్రాలు వెంటనే జారీ చేయాలని కోరారు.,అదేవిధంగా మెడికల్ బోర్డు పెట్టకుండా యాజమాన్యం కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. రీజియన్ లో ఉన్న వికే కోల్ మైన్ లో సింగరేణి కార్మికుల ద్వారానే బొగ్గును వెలికి తియ్యాలని తెలిపారు, పెండింగ్ లో ఉన్న మారుపేర్ల సమస్యను పరిష్కరించాలని,సి అండ్ ఎండి స్థాయి స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో ఒప్పుకున్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఈ 6న అన్ని మైన్స్, డిపార్ట్మెంట్స్ వద్ద జరిగే నిరసన కార్యక్రమాలతో పాటు , 8న జీఎం కార్యాలయాల వద్ద జరిగే భారీ ధర్నాకు కార్మికులు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు. సింగరేణి కార్మికులు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న సొంతింటి కల నెరవేర్చి ప్రతి కార్మికుడికి 200వందల గజాల స్థలం తో పాటు రూ.30లక్షలు వడ్డీలేని రుణం ఇవ్వాలని డిమాండ్ చేశారు. డిస్మిస్ అయిన ఉద్యోగులకు మళ్లీ ఒక అవకాశంగా ఉద్యోగాలు కల్పించాలని,సింగరేణి యాజమాన్యం ఇచ్చిన 150 మస్టర్లు చెయ్యాలనే నిబంధన సర్క్యులర్ ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఎఐటియుసి గుర్తింపు సంఘంగా గెలిచిన నాటి నుండి కార్మికుల పక్షాన నిలబడి అనేక కార్మికుల సమస్యలు పరిష్కరించిందన్నారు. రానున్నరోజుల్లో కూడా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కార్మికులు హక్కుల సాధనలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు,అనంతరం సత్తుపల్లి కి మొట్టమొదటగా జిఎం గా పదవి బాధ్యతలు చేపట్టిన చింతల శ్రీనివాస్ ని గుర్తింపు సంఘం ఎఐటియుసి ఆధ్వర్యం లో పుష్పగుచ్ఛం అందజేసి ,శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి,సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరస్వామి, సత్తుపల్లి కార్యదర్శి సుధాకర్ సముద్రాల, సీనియర్ నాయకులు దండు ఆదినారాయణ,బీమయ్య,సూర్యప్రకాష్, నర్సింహా రావు, భరణి, చారి, నరేందర్, బి సుధాకర్,బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు.

# వైరాలో బాయ్స్ హాస్టల్స్‌కి సొంత బిల్డింగును ఏర్పాటు చేయాలి- పీ డి ఎస్ యు



వైరాసూర్య ఆర్సి ఐ

పెండింగ్లో ఉన్న ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ప విడుదల చేయాలి పి డి ఎస్ యు. ఆధ్వర్యంలో మంగళవారం వైరాలో బీసీ హాస్టల్ పరిధిలో పిడిఎస్యు జనరల్ బాడీ నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా. పిడిఎస్యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి మస్తాన్ మాట్లాడుతూ. వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యలు పరిష్కరించాలి ఆ కళాశాలలో వర్షం వస్తే వలవల తడుచుకుంటూ విద్యార్థులు చదువులు కొనసాగిస్తున్నారు హాస్టల్స్ సొంత భవన్ లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు ఏర్పాటు చేయాలి జూనియర్ కళాశాలలో బాత్రూమ్స్ లేక సరిగా గదులు లేక ఇబ్బందులకు గురవుతున్నారు కానీ ఈ నియోజకవర్గంలోఎమ్మెల్యే రాందాస్ నాయక్ అయి ఉండి విద్యారంగ సమస్యల మీద దృష్టి పెట్టకుండా పక్కదారి పట్టిస్తున్నారు. వారన్నారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పేద విద్యార్థులకు రావలసిన ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ప 8 వేల 150 కోట్లు పెండింగ్లో ఉన్నాయి విడుదల చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల మీద కక్ష సాధింపులు చేస్తుంది డిగ్రీ కళాశాలలో చదువుకున్నటువంటి విద్యార్థులు ఫీజులు కడితేనే సర్టిఫికెట్లు ఇస్తామని యజమాన్యం విద్యార్థులను ఇబ్బందులు పెడుతూ అంటే ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదా గురుకులాలలో ఫుడ్ పాయిజన్ అవుతున్న ఆర్ సి ఓ లో జిల్లా అధికారులు పరిరక్షణ లేక విద్యార్థులు ఇబ్బందులు గురవుతున్న జిల్లాలో ముగ్గురు మంత్రులు ఏమి పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా ఉంటున్నారు. హాస్టల్స్ మరియు గురుకులాలకు సొంత భవనాలను ఏర్పాటు చేయాలి సన్నబియ్యం అని చెప్తున్నా రాష్ట్ర ప్రభుత్వం కంట్రోల్ బిర్యానీ పాలు చేసి విద్యార్థులకు ఆ బియ్యాన్ని పంపిస్తే వాటిని తిని విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అవుతున్నాయి ఇప్పటికైనా విద్యార్థుల ప్రాణాలు కాపాడాలని కోరారు మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి జూనియర్ కళాశాలకు నూతన బిల్డింగును ఏర్పాటు చేయాలి వారు ప్రభుత్వం డిమాండ్ చేశారు లేనిపక్షంలో పిడిఎస్యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు కొనసాగిస్తామని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో.. పి డి ఎస్ యు నాయకులు గాంధీ వెంకటేష్ వైరా మండల అధ్యక్ష కార్యదర్శులు. ఉదయ్ భాస్కర్. జ్వాలయ కుమార్ ఉపాధ్యక్షులు మనోజ్ సహాయ కార్యదర్శి రాజేష్ భాస్కర్ అభినయ్ బాలకోటి అఖిల్ యాకూబ్ శ్రీశైలం వీరితో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# హర హర మహాదేవ శంభో శంకర ఓం నమశ్శివాయ

## -అయ్యప్ప క్షేత్రంలో కోటి దీపోత్సవం
## -బాబా మందిరంలో జ్యోతిర్లింగార్చన పల్లకి సేవ
## -భక్తులతో పోటెత్తిన శివాలయాలు దేవాలయాలు



వైరా సూర్య ఆర్సీఃః-

వైరాలో కార్తీకపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు శివాలయాల్లో దేవాలయాల్లో కిటకిటలాడారు. వైరా పట్టణం మరియు మండలంలోని అన్ని శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు వైరాలోని పూర్వ పాత శివాలయం శ్రీ హరిహరసుత అయ్యప్ప క్షేత్రం స్నానాల లక్ష్మీపురం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం స్వయంభు లింగేశ్వర స్వామి దేవాలయం పల్లిపాడు శివాలయాలలో వైరా శ్రీ కోదండ రామాలయం శ్రీ షిరిడి సాయిబాబా మందిరం శ్రీ వరసిద్ధి వినాయక మందిరం లో భక్తులు తెల్లవారుజాము నుంచి పోటెత్తారు నాలుగు గంటల సమయం నుండే ఆలయాల్లో బారులు తీరారు పుణ్య స్థానాలు ఆచరించి భక్తులు స్వామి వారికి అభిషేకాలు తేనే ఆవుపాలు విభూది పళ్ళ రసాలు కొబ్బరి నీళ్లు పువ్వులు తదితర దవ్యాలతో వైభవపేతంగా అభిషేకాలు నిర్వహించారు శ్రీ హరిహర సుత అయ్యప్ప క్షేత్రంలో కన్నుల పండుగగా భక్తులు కోటి దీపోత్సవం నిర్వహించారు" దేవాలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. దీనితో ఆలయాలన్నీ ఓం నమశ్శివాయ నామస్మరణతో దేవాలయాలు మారుమోగిపోయాయి. కార్తీక పౌర్ణమి రోజున దీపాలు వెలిగించే సాంప్రదాయం ఉండటంతో మట్టి ప్రమిదలు పాటు నూరు వత్తులు నేనెలు ఉసిరికాయలు అరటి బోదెలు పూజా ద్రవ్యాలతో దీపాలు వెలిగించారు ఆలయాల్లో భక్తులు రాక కోసం సకల ఏర్పాటు చేశారు" పూర్వపాత శివాలయంలో వందల సంఖ్యలో భక్తులు దర్శించుకుంటారని కనుక జరగకుండా ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేశారు. శ్రీ కేతముక్కలు సురేష్ శర్మ ఆశిష్ పాండే ఆధ్వర్యంలో అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. సుమారు 6000 మంది పాత శివాలయంలో బోలా శంకరుడు దర్శించుకుని పునీతులయ్యారు భక్తులు కార్తీక పౌర్ణమి తెల్లవారుజామున స్థానమాచరించి దీపాలు వెలిగించారు పాత శివాలయంలో పౌర్ణమి రోజున ఏకాదశి రుద్రాభిషేకం తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి వైభోపేతంగా జరిగింది" మహన్యాస పూర్వక రుద్రాభిషేకం ఏకాదశి రుద్రాభిషేకాలు చేయించినట్లయితే కోటి జన్మల పుణ్యం ప్రాప్తిస్తుందని భక్తులు విశ్వాసం రుద్రాభిషేకం శివుడికి ఎంతో ఇష్టం కనుక 11 సార్లు రుద్ర చమకం శివనామస్మరణతో అభిషేకం నిర్వహించారు . శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో ఆశిష్ పాండే ఆధ్వర్యంలో శ్రీ బ్రహ్మ సూత్రాత్మక భవాని శంకర్ స్వామివారికి



అభిషేకములు భక్తుల గోత్ర నామాల లతో పూజలు నిర్వహించారు మందిరంలో జ్వాలా తారణం పల్లకి సేవ జ్యోతిర్లింగార్చన కోటి దీపోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు వరసిద్ధి వినాయక మందిరంలో గో పూజలు గోపూజలు నిర్వహించి అభిషేకంలో పాల్గొన్నారు. కార్తీక పౌర్ణమి 365 ఒత్తుల దీపంతో ఏడాది పుణ్యం. కార్తీక పౌర్ణమి రోజున వెలిగించే దీపాలకు ప్రత్యేకత ఉంది భక్తులు పూర్వ పాత శివాలయంలో పెద్ద సంఖ్యలో పాల్గొని 365 ఒత్తులతో పెద్దదీపాన్ని వెలిగించారు ఏడాదిలో ప్రతిరోజు దీపాన్ని వెలిగించినంత పుణ్యం లభిస్తుందని నమ్మకంతో భక్తులు ఈ సంఖ్యను పాటిస్తారు. కార్తీక మాసంలో 365 వత్తులు దీపం వెలిగించటం వల్ల ఏడాది పొడవునా దీపారాధన చేసినంత పుణ్యం లభిస్తుందని పండితులు చెబుతున్నారు ఈ దీపాన్ని సంవత్సర దీపం అని కూడా అంటారు ఇది జ్ఞానానికి లక్ష్మీ కటాక్షానికి పాప నివారణకు మోక్ష ప్రాప్తికి దోహదపడుతుందని విశ్వసిస్తారు ఉద్యోగ వ్యాపార రీత్యా ప్రతిరోజు దీప వెలిగించలేన వారికి ఇది అనుకూలమైనది పౌర్ణమి నాడు కేశవులు నామాలను జపిస్తూ ఆవు నెయ్యి నువ్వుల నూనెతో ఈ దీపాన్ని వెలిగిస్తారు. కార్తీక పౌర్ణమి రోజున శివాలయాలు భక్తులు అధికంగా సందర్శిస్తారు వైష్టమ సంబంధ ఆలయాల్లో కూడా భక్తులు దర్శించుకుంటారు" కార్తీక పౌర్ణమి నాడు అత్యధికంగా శివునికి పూజించే సాంప్రదాయం ఉన్న విష్ణు ఆలయాల్లో కూడా సందడిగా ఉంటాయి మహా ప్రళయం నుంచి లోకాన్ని కాపాడేందుకు మహావిష్ణు మత్స్య అవతార ఎత్తింది ఈ రోజుని అని భక్తులు భావిస్తారు కనుక విష్ణు ఆరాధిస్తారు కార్తీక పౌర్ణమి రోజున దివ్య ముహూర్తంగా భావించి పాటిస్తారు అనంతరం ఆలయాల్లో భక్తులు శివుని సందర్శించుకుని ధూప దీప నైవేద్యాలు అందించి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు.

# జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

## – సిపిఐ, ఏఐఎఫ్ ఆధ్వర్యంలో నిరసన



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:

జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలు సరికాదని, సమాజంలో అవినీతి వ్యతిరేకంగా, అక్రమాలకు వ్యతిరేకంగా రాసే హక్కు జర్నలిస్టులకు ఉందని ఆ హక్కును కాలరాసే హక్కు ఏ ఏ శక్తులకు లేదని సీపీఐ 30వ డివిజన్ సెక్రెటరీ బియ్యాల రాజు అన్నారు. విలేకరులు వార్తలొస్తే వారి చేతులు కాళ్లు నరికేస్తామని కొంతమంది కుసంస్కారహీనులు మాట్లాడిన తీరును పలువురు మేధావులు, రాజకీయ పార్టీలు నాయకులు తో పాటు అధికారులు సైతం ఖండిస్తున్నారు. బుధవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ నందు సిపిఐ, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులపై వ్యాఖ్యలకు నిరసనగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ... 'మీడియా స్వేచ్ఛను హరించడాన్ని , ప్రతి ఒక్కరు ఖండించాలని ఆయన అన్నారు. సమాజంలో జర్నలిస్టులకు నాలుగవ స్థానం ఉందని అటువంటి స్థానం ఉన్న విలేకరులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం కొత్త తరహా విధానానికి దారితీస్తుందని ఆయన విమర్శించారు. 'దాడులకు పాల్పడేలా వ్యవహరించిన వారిపై కఠినంగా శిక్షించాలన్నారు. ప్రభుత్వాలు విలేకరుల హక్కులకు రక్షణ కల్పించాలనీ ఆయన డిమాండ్ చేశారు. ఈ నిరసన లో ఏఐవైఎఫ్ యువజన సంఘం 28,29,30వ డివిజన్ నాయకులు మిరియాల నరుణ్ తేజ్, అక్కినపల్లి దేవయ్య, పానమాకుల కృపాకర్, యువజన సంఘం సభ్యులు హనే, టేకుమట్ల ప్రభాకర్, బాబి, నాగేంద్రబాబు, సంపత్, సిపిఐ సోషల్ మీడియా ఇంచార్జ్ రెబ్బగొండ్ల గోపి తదితరులు ఉన్నారు.

# కార్తీక పౌర్ణమి సందర్భంగా రాజేశ్వరపురంలో

## –హోరాహోరీగా సాగుతున్న కబడ్డీ పోటీలు

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్





కార్తీక పౌర్ణమి సంద ర్భంగా నేలకొండ పల్లి మండలం లోని రాజేశ్వరపురం లో జరుగుతున్న జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. బుధవారం రెండో రోజున ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ తన్నీరు కృష్ణమూర్తి ప్రారంభించారు. జిల్లా లోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులతో సందడిగా మారింది. పోటీలను తిలకించేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. పలు జట్ల మధ్య పోటీ రసవత్తరంగా మారింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతీ ఏటా అనవాయితీగా గ్రామంలో గ్రామీణ క్రీడలను నిర్వహించటం జరుగుతుందని పేర్కొన్నారు. యువత లో దాగి ఉన్న క్రీడా స్ఫూర్తిని వెలికితీసేందుకు పోటీలు ఉపయోగపడుతాయని అన్నారు.

# సన్న బియ్యం రేషన్ బ్యాగ్ పంపిణీ



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీలో మరో ముందడుగు వేసింది. ఈ నెల నుండి ప్రభుత్వం సన్న బియ్యాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రేషన్ బ్యాగులలో లబ్ధిదారులకు అందిస్తుంది.ఈ సందర్భంగా మండాలపాడు గ్రామ పంచాయతీలోని రేషన్ డీలర్ షాప్ 027 లో లబ్ధిదారులకు రేషన్ బ్యాగ్స్ పంపిణీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అలాగే సన్న బియ్యంతో పాటు రేషన్ బ్యాగులను పంపిణీ ఆవశ్యకత గురించి లబ్ధిదారులకు తెలియజేశారు.

ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయనంద్ కి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి జిల్లా మంత్రులు బట్టి,తుమ్మల,పొంగులేటి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిషోర్ పోతురాజు , గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం రమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు హరిబాబు, తోట నాగేశ్వరరావు, పెండ్ర ఆదినారాయణ, సంబోజు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గోవు సకల దేవతా స్వరూపం

**-డాక్టర్ కాపామురళీకృష్ణ**

**- నిరుపేద వృద్ధులకు మఫ్లర్లు పంపిణీ**





వైరా సూర్య ఆర్సి :ఎం

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని వైరా భగవాన్ శ్రీ సత్య సాయి బాబా గోశాలకు" గోవును జోన్ చైర్మన్ లయన్ చింతోజు నాగేశ్వరరావు సీత కుటుంబ సభ్యులు" బుధ వారం ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ ఆధ్వర్యంలో" సత్య సాయి బాబా గోశాల నిర్వాహకులు సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షులు దమ్మాలపాటి సుధాకర్ రావు కు అందించారు .ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ గోవు సకల దేవత స్వరూపమని" సమస్త దేవతలంతా గోవులోనే కొలువై ఉంటారని "ఈ కారణంగానే గోమాతను పూజించడం వలన సకల దేవతలను ఆరాధించిన ఫలితం దక్కుతుందని పేర్కొన్నారు. శక్తి స్వరూపిణి అమ్మవారు" తర్వాత గో మాత అని పిలిపించుకునే ఏకైక జీవి ఒక ఆవు మాత్రమే అని తెలిపారు. గోవును దానం చేయడం వలన జన్మజన్మల పాపాలు హరించవేయబడతాయని అన్నారు. సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షులు దమ్మాలపాటి ప్రభాకర్ రావు మాట్లాడుతూ" గోవును దానం చేయడం వలన కొన్ని వేల సంవత్సరాల పాటు పితృదేవతల ఉత్తమ గతులను పొందుతారని" తెలిపారు గోవును దాన చేయటం వలన దారిద్రం తొలగి సంపదలు కలుగుతాయని" అనారోగ్యాలు అప మృత్యు భయాలు తొలగిపోతాయని" కుటుంబంలో ఉన్న సమస్యలు తుడిచిపెట్టుకుపోయి సంతోషాలు చేకూరుతాయని అన్నారు. కార్తీక పౌర్ణమి రోజు చింతూజు నాగేశ్వరరావు దంపతులు కుటుంబ సభ్యులు గోవును దానం చేయడం ఎంతో పుణ్యకార్యం అని ఈ సందర్భంగా పేర్కొన్నారు.అనంతరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గొల్లపూడి వృద్ధాశ్రమంలో పోలు వెంకటేశ్వరరావు సతీమణి సుధారాణి వర్ధంతి సందర్భంగా 25 మంది వృద్ధులకు మఫ్లర్స్ ను అందించారు. ఈ కార్యక్రమంలో విజన్ కేర్ కోఆర్డినేటర్ ఉండ్రు శ్యాంబాబు రీజన్ సెక్రెటరీ పెనుగొండ ఉపేందర్ రావు క్లబ్ సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు చింతలపూడి వెంకటేశ్వరరావు తోటకూర శ్రీకాంత్ అబ్బూరి రమేష్ ఏపూరి రాజారావు సత్యసాయి సేవా సమితి సభ్యులు కే భాస్కర్ రావు ఎస్ ఎస్ కుమార్ డాక్టర్ ఉమా బి రత్నం రుద్రాక్ష నరసింహా చార్యులు పి నాగేశ్వరరావు కె ప్రవృత్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనాద్రికి అయ్యప్ప స్వాముల పాదయాత్ర



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...

అయ్యప్ప స్వామి మాలధారణ స్వాములు, భక్తులు నిలదీశ్వర స్వామి సన్నిధికి పాదయాత్ర చేపట్టారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా పెనుబల్లి నుంచి నీలాద్రి వరకు అయ్యప్పలు, భక్తులు 500 మంది పాదయాత్రతో నీలాద్రి దేవస్థానం ప్రాంగణంలోకి పాదయాత్ర చేరుకోగా ఆలయ ఈవో రజిని చైర్మన్ చీకటి నరసింహారావు ఆలయ కమిటీ సభ్యులు మిట్టపల్లి నరేంద్ర కుమార్, స్వాములను స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# మొంథా తుఫాను వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని..

**-ఈనెల 13న ఖమ్మం కలెక్టరేట్ ముందు జరిగే నిరసన ప్రదర్శన ధర్నాను విజయవంతం చేయండి. ఏఐకేఎంఎస్ జిల్లా కార్యవర్గం డిమాండ్..**

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి(కారేపల్లి నవంబర్ 5)అఖిల భారత రైతు సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా కార్యవర్గ సమావేశం ది 5,11, 2025 నా ఖమ్మం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయంలో కామ్రేడ్ బజ్జూరి వెంకట్రామిరెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి వై ప్రకాష్ మాట్లాడుతూ..ఈ సంవత్సరం జిల్లాలో రైతాంగం ఎంతో ఆశతో లక్షలాది రూపాయల పెట్టుబడులు పెట్టి పత్తి వరి మిర్చి మొక్కజొన్నఇతర పంటలను వేలాది ఎకరాలలో సాగు చేయటం జరిగిందని ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్ ప్రారంభం నుండి రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాల మూలంగా సకాలంలో వ్యవసాయానికి అందవలసిన ఎరువులు యూరియా అందించ లేక పోయిందని దీని మూలంగా పంట దిగుబడి అధికంగా తగ్గిపోయిందని ఎంతోకొంత పంటలు చేతికి వచ్చే సమయములో తుఫాన్లు ప్రకృతి వైపరీత్యాలు గత నెల చివర్లో మూడు రోజులు వచ్చిన మొంథ తుఫాన్ మూలంగా అన్ని రకాల పంటలు పూర్తిగా దెబ్బతిని జిల్లా రైతాంగం తీవ్ర నష్టాలలో కోరుకుని పోయి పెట్టిన పెట్టుబడులు రాక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితికి నెట్టబడినారని దీనికి పూర్తి బాధ్యత ప్రభుత్వం వహించాలని ఇంత జరుగుతున్న జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి కూడా ఇంతవరకు అన్ని మండలాలలో పంటల నష్టం సర్వే సంపూర్ణంగా మొదలు పెట్టలేదని తుఫాన్ సహాయక చర్యలు చేపట్టలేదని పంటల నష్టం పరిహారం ప్రకటించలేదని దీనికి నిరసనగా అఖిలభారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ ఖమ్మం జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో ఈనెల 13న ఖమ్మం కలెక్టరేట్ ముందు జరిగే నిరసన ప్రదర్శన జరిగే కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు రైతు కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరినారు ఈ సమావేశంలో జిల్లా నాయకులు కే సురేష్ మాతంగి రామస్వామి పోలే పొంగు నాగయ్య శీలం సుదర్శన్ మురళీధర్ బడే టి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# పీఎస్ఆర్ ట్రస్టు పేదలకు అండగా నిలుస్తుంది

**-జిల్లా కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవిందరావు**

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్



పీఎస్ఆర్ ట్రస్టు పేదలకు అండగా నిలుస్తుందని జిల్లా కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవిందరావు అన్నారు. మండలం లోని వివిధ గ్రామాలలో ఇటీవల మృతి చెందిన 32 కుటుంబాలకు రూ.10 వేల చొప్పున ట్రస్టు ఆర్థిక సహాయం ను అందించారు...బుధవారం మృతుల కుటుంబాలను పరామర్శించి... ఆర్థిక సహాయం ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మంత్రి శ్రీనివాసరెడ్డి ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఒక వైపు ప్రభుత్వం ద్వారా కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేస్తూ... మరో పక్క ట్రస్టు ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఎందరో అభాగ్యులకు ట్రస్టు అండగా నిలుస్తూ ధైర్యం ను కల్పిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వంగవీటి నాగేశ్వరరావు,పెంటమళ్ళ పుల్లమ్మ,నాయకులు బొడ్డు బొందయ్య,కుక్కల హనుమంతరావు,గొళ్ళ శ్రీను,పాకనాటి కన్నారెడ్డి,మరికంటి రమేష్, కడియాల నరేష్,గండు సైదులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పూజారి సాకారంతో సామూహిక షష్టిపూర్తి....

**.35 జంటలను నూతన వస్త్రాలతో సత్కరించిన పూజారి...**

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :



ఖమ్మం రూరల్ మండల పరిధిలోని తల్లంపాడు గ్రామంలో గ్రామ పురోహితుడు కాశవజ్జల పురుషోత్తం శాస్త్రి సహకారంతో గ్రామంలో 65 ఏండ్లు నిండిన వృద్ధ దంపతులకు 35 జంటలకు కార్తిక పౌర్ణమి సందర్భంగా బుధవారం గ్రామంలోని రామాలయంలో షష్టిపూర్తి కార్యక్రమంనిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో 35 జంటలకు నూతన వస్త్రాలు,శాలువాలు, పూలదండలను తన సొంత ఖర్చులతో తీసుకువచ్చి వారితో షష్టి పూర్తి చేయించారు.వృద్ధ దంపతుల చేత ఒకరికొకరికి దండలు మార్పించారు.అనంతరం సత్యనారాయణ స్వామి వ్రతం చేయించారు. పూజానంతరం 35 జంటలను పూజారి కాశవజ్జల పురుషోత్తం శాస్త్రి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా గ్రామంలో వృద్ధ దంపతులను గుర్తించి వారికి తన సొంత ఖర్చులతోషష్టి పూర్తి చేయించిన గ్రామ పూజారి పురుషోత్తం శాస్త్రిని గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పోరాటాలకు సిద్ధం కావాలి ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు

**- ఎర్ర శ్రీనివాసరావు**

**- పెండింగ్ స్కాలర్షిప్స్ ఫీజు రిబర్స్మెంట్ విడుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వీడనాడాలి ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు వై.విక్రమ్**







**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

ఎస్ఎఫ్ఐ ఖమ్మం డివిజన్ 48వ మహాసభలు ఖమ్మం నగర కేంద్రంలోని సత్తెనపల్లి రామకృష్ణ భవన్ ఇందిరానగర్ నందు నిర్వహించారు మహాసభల ప్రారంభ సూచికగా స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం ఆశయాలు గల పతాకాన్ని రాష్ట్ర కమిటీ సభ్యురాలు సంగీత ఆవిష్కరించారు. తదనంతరం మహాసభ ప్రారంభ సభకు ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు వై విక్రంలు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలంబిస్తున్నటువంటి విద్యా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థులు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం విద్యారంగంలోకి మతోన్మాద భావాజాలను చోప్పించే ప్రయత్నం చేస్తుందని అటువంటి మతతత్వ భావజాలానికి మతతత్వ పోకడలకు వ్యతిరేకంగా పోరాడుతూ శాస్త్రీయ విద్యావిధానానికై భవిష్యత్తు పోరా టాలు చేయాలని అన్నారు తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ విద్యార్థులకు ఇవ్వవలసినటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయడంలో నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తూ విద్యార్థుల భవిష్య త్తును ప్రశ్నార్థకంలో పడేసే విధంగా ఉందని విద్యార్థులకు స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకుంటే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు చెందినటు వంటి విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోకుండా చదువులను మధ్యలోనే ఆపేసే కుట్ర ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని నిమ్న వర్గాలకు చెందినటువంటి విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకుంటే వాళ్లకు ఉద్యోగ భద్రత కల్పించాల్సి వస్తుందేమో అన్న భయంతో ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మె ంట్ విడుదల చేయడంలో జాప్యం చేస్తూ పైశాచిక ఆనం దం పొందుతుందని అన్నారు. ప్రభుత్వం ఇదే విధానాలు అమలు చేస్తే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించేటువంటి పోరాటాలలో భాగస్వాములు అవ్వడం కోసం విద్యార్థి లోకమంతా కదిలి రావాలని తెలియజేశారు. ఈ మహాసభలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుధాకర్ ప్రవీణ్ మాజీ నాయకులు ఎంఏ జబ్బర్ దొంగల తిరుపతిరావు జిల్లా ఉపాధ్యక్షులు వంకాయల రాజు నాయకులు త్రినాధ్, లోకేష్, భరత్, పూజిత, సింధు, సాత్విక, రమణ,కావ్య, శ్రావ్య, మౌనిక,త్రివేణి పాల్గొన్నారు.

# పత్తి రైతులను ఆదుకోవాలి....ఏఐకేఎస్





**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్**

:ఖమ్మం రూరల్ అకాల వర్షానికి తీవ్రంగా నష్టపోయిన పత్తి రైతులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని ఆల్ ఇండియా కిసాన్ సభ ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి ప్రతాపనేని వెంకటేశ్వర్లు అన్నారు. అకాల వర్షంతో దెబ్బతిన్న పత్తి పంటలను మండలంలోని మద్దులపల్లి గ్రామంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతాపనేని మాట్లాడుతూ....చేతికి వచ్చిన పంట అకాల వర్షానికి దెబ్బతినడంతో రైతులు పుట్టెడు దుఃఖంలో ఉన్నారన్నారు.పంటలు దెబ్బతిని రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 300 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నష్టం జరిగిన పంటను అంచనా వేసి ఎకరానికి 50 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.రైతులను ఆదుకోకపోతే రైతు సంఘం ఆధ్వర్యంలో మంత్రుల కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆయా ప్రజా సంఘాల నాయకులు ఉరడీ సుదర్శన్ రెడ్డి,నందిగామ కృష్ణ, కర్లపూడి వెంకటేశ్వర్లు,పెండ్యాల నాగేశ్వరరావు,తుమాటి నాగేశ్వరరావు,బాధిత రైతులు పద్మ,సంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర సేవలకు విద్యుత్ అంబులెన్స్

**- విద్యుత్ ఎస్ ఈ ఇనుగుర్తి శ్రీనివాస్ చారి ఈ ఆర్ టి(ఎమర్జెన్సీ రిస్టోరేషన్ టీమ్) ప్రారంభించారు**





**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**

ఖమ్మం రూరల్ మండలంలో విద్యుత్ విపత్తులు సంబంధించి నప్పుడు తక్షణం సేవలందించేం దుకు ఎస్సీ శ్రీనివాస్ చారి ఈ ఆర్ టి(ఎమర్జెన్సీ రిస్టోరేషన్ టీమ్) వెహికల్ ప్రారంభించారు, విద్యుత్ పంపిణీ సంస్థ బుధవారం ఎదులాపురం సబ్ డివిజన్లో ప్రారంభించారు. 1912 కాల్ చేయండి, వెంటనే విద్యుత్ సేవలు పరిష్కారం పొందండి. విద్యుత్ అంబులెన్స్ డివిజన్ లో ముదిగొండ, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలయపాలెం కూడా సేవలందిస్తాయి. ఈ అంబులెన్స్ లో విద్యుత్ పరికరాలు ఫీజులు వైర్లు, ట్రాన్స్ఫార్మర్లు ఉంటాయి. ఎక్కడైనా నైట్ టైం ఎమర్జెన్సీ టైంలో మనకి వెంటనే తక్షణమే విద్యుత్ సేవలు అందిస్తారు.ఏదులాపురం మున్సిపాలిటీకి కూడా అవసరం ఉన్నది అని గుర్తించి విద్యుత్ ఎస్ ఈ పట్టుదలతో వెహికల్ ను శాంక్షన్ చేయించడం జరిగింది.అట్టివేకిల్లో మాన్ పవర్ మరియు మెటీరియల్స్ వినియోగదారులకు అందుబాటులో ఉంటుంది. ఏవిధమైనా విపత్తులు సంభావించి స్తంభాలు పడిపోయిన, చెట్లు కూలిపోయిన లైన్లు సరిచేసి వీలైనంత త్వరగా వినియోగదారులకి కరెంటు పునరుద్ధరణ చేయుటానికి వీలు ఉంటుంది. ఇట్టి కార్యక్రమంలో డి ఈ సిహెచ్ నాగేశ్వరరావు, మరియు ఏడిఈ బి.రామకృష్ణ ఏ ఈ పలెగూడెం, తిరుమలాయపాలెం ఏఈ, విద్యుత్ ఏఈ ప్రభాకర్ ఖమ్మం రూరల్ ఏదులాపురం, లైన్ మాన్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన ఎం జె పి విద్యార్థులు



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

ప్రకాష్ స్టేడియంలో జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎస్.జి.ఎఫ్ అండర్ -17 కబడ్డీ విభాగంలో మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాల విద్యార్థులు టి వేణు, బి జగన్ నాయక్ ఉత్తమ ప్రతిభ కనబరరిచారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఏడుల్ల బయ్యారం లోనిర్వహించే రాష్ట్రస్థాయి క్రీడ పోటీలకు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రాంతీయ సమన్వయ అధికారి (ఆర్ సి ఓ) సిహెచ్.రాంబాబు ,ఇన్చార్జి ప్రిన్సిపాల్ రంజిత్ కుమార్, ఏటీపీ రెడ్డి భాస్కర్, వ్యాయామ ఉపాధ్యాయుడు టి భాస్కర్, పాఠశాల సిబ్బంది తదితరులు అభినందించారు.

# మోదుగు గోవిందరావుకు నున్నా నాగేశ్వరరావు పరామర్శ



**వైరా సూర్య ఆర్సిః-**

సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అనారోగ్యంతో బాధ పడుతున్న నిరుపేద ప్రజా నాట్యమండలి కళాకారుడు మోదు గు గోవిందరావును పరామర్శి ంచారు. వైరా మండలం పాలడుగు గ్రామానికి చెందిన మోదుగు గోవిందరావుకు ఇటీవల కాలంలో ఖమ్మం నుండి వస్తున్న సమయంలో వైరా అయ్యప్ప స్వామి టెంపుల్ దగ్గర రోడ్డు ప్రమాదం జరిగి చేతులు, కాళ్లకు తీవ్రమైన దెబ్బలు తగిలాయి. ఆపరేషన్ అనంతరం ఇంటివద్ద వైద్య చికిత్స పొందుతున్నారు. బుధవారం సిపిఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పాలడుగు గ్రామంలోని మోదుగు గోవిందరావు ఇంటికి వచ్చి పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య చికిత్స చేయించుకుంటూ జాగ్రత్తగా ఉండాలి సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ సభ్యులు తూము సుధాకర్, వైరా మండల కమిటీ సభ్యులు బాజోజి రమణ, పాలడుగు గ్రామ శాఖ కార్యదర్శి షేక్ మజీద్ బి, షేక్ రేహాన, షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ ఆధునీకరణ పనులు సత్వరం పూర్తి చేయండి

**-మార్కెట్ను సందర్శించిన సిపిఐ బృందం**



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ఆధునీకరణ పనులు సత్వరం పూర్తి చేయాలని సిపిఐ డిమాండ్ చేసింది. బుధవారం సిపిఐ -నాయకులు ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో జరుగుతున్న ఆధునీకరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఐ నగర కార్యదర్శి ఎస్ కె జానిమియా మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తుల క్రయ, విక్రయాలు జరిగే సమయం కాబట్టి వీలైనంత తొందరగా నాణ్యతతో పనులను పూర్తి చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రెండవ పెద్ద వ్యవసాయ మార్కెట్గా ఖమ్మం ఉందని తెలంగాణలోని ఖమ్మం, వరంగల్, నల్లగొండతో పాటు ఆంధ్రా నుంచి కూడా వచ్చి ఇక్కడ వ్యవసాయ ఉత్పత్తులను రైతులు విక్రయిస్తారని ఆయన తెలిపారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ మార్కెట్ పనులను పూర్తి చేయాలని జానిమియా కోరారు. మిర్చి సీజన్ త్వరలో ప్రారంభం కానుందని రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కేంద్ర ప్రభుత్వ తీరు వ్యవసాయ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెట్టేవిధంగా ఉందని పత్తి కొనుగోలుపై విధించిన ఆంక్షలను వెంటనే ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మహ్మద్ -సలాం, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, యానాలి సాంబశివరెడ్డి, జిల్లా సమితి సభ్యులు నూనె శశిధర్, వరదా నర్సింహారావు, నాయకులు భూక్యా రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 19,20 తేదీల్లో ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలు...

**-ఆహ్వాన సంఘం అధ్యక్షులుగా గుర్రం కాంతారావు, గౌరవాధ్యక్షులుగా బత్తినేని రంగారావు**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)ఖమ్మం జిల్లా 47వ జిల్లా మహాసభలు ఈనెల 19,20వ తేదీల్లో మండలంలోని ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్ అన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మండలంలోని నాయుడుపేట వద్ద గల భారత్ బాల మందిర్ పాఠశాలలో బుధవారం ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పోనుకుల సుధాకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆహ్వాన సంఘం సమావేశంలో ఆహ్వాన కమిటీ అధ్యక్షుడిగా బీబీఎం పాఠశాల కరస్పాండెంట్ గుర్రం కాంతారావు,గౌరవాధ్యక్షులుగా మాజీ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు బత్తినేని రంగారావును నియమించారు. ఈ సందర్భంగా గుర్రం కాంతారావు మాట్లాడుతూ.... ఖమ్మం జిల్లా ఎస్ఎఫ్ఐ మహాసభలు పాలేరు నియోజకవర్గంలో నిర్వహించడం మొదటిసారని,ఈ మహాసభలు విజయవంతం అయ్యేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.బత్తినేని రంగారావు మాట్లాడుతూ... విద్యారంగ సమస్యలపై అలుపెరగకుండా పోరాటం చేస్తున్న ఏకైక విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ మాత్రమేనన్నారు.ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా, భౌతిక దాడులు,హత్యలు,కేసులు,నిర్బంధాలు,జైలు జీవితాలు ఎదుర్కొని విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న సంఘం ఎస్ఎఫ్ఐ మాత్రమేనన్నారు.విద్యార్థుల్లో సృజనాత్మకతను నింపేందుకు ఎస్ఎఫ్ఐ ఎల్లవేళలా కృషి చేస్తుందని తెలిపారు.రూరల్ మండలంలో నిర్వహించే ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలకు పాలేరు నియోజకవర్గంలోని పూర్వ,ప్రస్తుత ఎస్ఎఫ్ఐ నాయకులందరూ సహకరించి మహాసభను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ



ఆహ్వాన సంఘంలో ఉపాధ్యక్షులుగా కాంట్రాక్ట్ లెక్చరర్స్ రాష్ట్ర నాయకులు కొప్పిశెట్టి సురేష్,రైతు సంఘం జిల్లా నాయకులు ఉరడీ సుదర్శన్ రెడ్డి,సహాయ కార్యదర్శులుగా కాంట్రాక్టు లెక్చరర్స్ జిల్లా నాయకులు మల్లయ్య,మాజీ జడ్పీటీసీ పి.మోహన్ రావు,కమిటీ సభ్యులుగా డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ బషీరుద్దీన్,జిల్లా కార్యదర్శి బొడ్డు మధు,ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి భాగం హేమంత్,కేవీపీఎస్ డివిజన్ కార్యదర్శి నందిగామ కృష్ణ,రావులపాటి నాగరాజు,ప్రతాపనేని వెంకటేశ్వర్లు,ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ లను నియమించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పాలేరు డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులు శీలం ఉమేష్,గాదే వరుణ్ కుమార్,డివిజన్ నాయకులు ఖాసీం,నవదీప్,రాజేష్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## జీళ్ళచెరువు గ్రామంలో రంగరంగ వైభవంగా తెప్పోత్సవం









**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**

మండలంలోని జీళ్ళచెరువు గ్రామంలో బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా తెప్పోత్సవం కార్యక్రమం అంగరంగవైభవంగా జరిగింది. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై తెప్పోత్సవం ను ప్రారంభించారు. గ్రామంలోని ఊరచెరువులో కనుల విందుగా తెప్పోత్సవం జరగ్గా, వేలాది మంది కనులారా తిలకించారు. ప్రధానార్చకులు ముదుంబ శ్రీమన్నారాయణ చార్యులు, సాయిరామాచార్యులు, చిలకమర్రి స్వామినాథ్, స్వామి వారికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నాగలక్ష్మి సత్యనారాయణ, ఈవో జగన్మోహన్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచర్ల జీవన్ రెడ్డి, పెండ్ర అంజయ్య, ఐతగాని నాగేశ్వరరావు, ఇంటూరి పుల్లయ్య, కొండా శ్రీనివాస్ రావు, మొక్క ఉపేందర్, శ్రీవెంకటేశ్వర స్వామి అంబాల వెంకటలక్ష్మి, లక్ష్మి నారాయణ, ఐ.రంగయ్య, ఎం. ఉపేందర్, ఐ. ప్రభాకర్, డైరెక్టర్లు బాలబోయిన శ్రీనివాస్, అంబాల నాగేశ్వరరావు, దంతాల శ్రీను, భక్తులు చెన్నా విజయ్, గోపి, అంజయ్య, రామారావు, లక్ష్మయ్య, జూనియర్ అసిస్టెంట్ మురళీ పాల్గొన్నారు.

## జీళ్ళచెరువు గ్రామంలో రంగరంగ వైభవంగా తెప్పోత్సవం

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**





మండలంలోని జీళ్ళచెరువు గ్రామంలో బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా తెప్పోత్సవం కార్యక్రమం అంగరంగవైభవంగా జరిగింది. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై తెప్పోత్సవం ను ప్రారంభించారు. గ్రామంలోని ఊరచెరువులో కనులవిందుగా తెప్పోత్సవం జరగ్గా, వేలాది మంది కనులారా తిలకించారు. ప్రధానార్చకులు ముదుంబ శ్రీమన్నారాయణ చార్యులు, సాయిరామాచార్యులు, చిలకమర్రి స్వామినాథ్, స్వామి వారికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నాగలక్ష్మి సత్యనారాయణ, ఈవో జగన్మోహన్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచర్ల జీవన్ రెడ్డి, పెండ్ర అంజయ్య, ఐతగాని నాగేశ్వరరావు, ఇంటూరి పుల్లయ్య, కొండా శ్రీనివాస్ రావు, మొక్క ఉపేందర్, శ్రీవెంకటేశ్వర స్వామి అంబాల వెంకటలక్ష్మి, లక్ష్మి నారాయణ, ఐ.రంగయ్య, ఎం. ఉపేందర్, ఐ. ప్రభాకర్, డైరెక్టర్లు బాలబోయిన శ్రీనివాస్, అంబాల నాగేశ్వరరావు, దంతాల శ్రీను, భక్తులు చెన్నా విజయ్, గోపి, అంజయ్య, రామారావు, లక్ష్మయ్య, జూనియర్ అసిస్టెంట్ మురళీ పాల్గొన్నారు.

## జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో దీపక్ రెడ్డి విజయం ఖాయం

**: ఖమ్మం జిల్లా బిజెపి నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి**




**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**

జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధి బిజెపి తోనే సాధ్యమని ప్రజలు ఉప ఎన్నికల్లో బిజెపికే పట్టం కట్టాలని ఖమ్మం జిల్లా బిజెపి నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి అన్నారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి లంకాల దీపక్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఎర్రగడ్డ డివిజన్ లో జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి,రాష్ట్ర నాయకులు సున్నా రవి కుమార్ తో కలిసి విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు సగానికి పైగా నిధులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలిపారు.కేంద్రం నిధులతోనే ప్రజలకు ఉచిత బియ్యం,సీసీ రోడ్లు నిర్మాణాలు జరుగుతున్నాయని ప్రజలకి వివరించారు.కేంద్రం ప్రవేశ పెట్టిన పథకాలను రాష్ట్ర ప్రభుత్వ పథకాలుగా కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు.ఉప ఎన్నికల్లో సానుభూతి ద్వారా బిఆర్ఎస్,అమలు కాని హామీలతో కాంగ్రెస్ పార్టీ ఓట్లు పొందాలని చూస్తున్నాయని,ప్రజలు వాటిని తిప్పికొట్టి బిజెపికి పట్టం కట్టాలని ఉపేందర్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి,పార్టీ శ్రేణులు,తదితరులు పాల్గొన్నారు.

## పాలేరులో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం..



**. కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

పాలేరులో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏపిఎం శ్రీనివాస్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులందరూ ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కొనుగోలు కేంద్రం వద్ద ఐకెపి సిబ్బంది అన్ని ఏర్పాటు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు బజ్జూరు వెంకటరెడ్డి ఎడవల్లి రామిరెడ్డి, సీసీలు ఐకెపి సభ్యులు రైతులు పాల్గొన్నారు.

# భద్రాచలం గ్రామ పంచాయతీలు తెలంగాణలో కలపాలి

-కేంద్ర హోంమంత్రి అమిత్ షా,
-రెండు రాష్ట్రాల సీఎంలకు తుమ్మల లేఖ
-ఏపీలో జిల్లాల పునర్విభజన నేపథ్యంలో లేఖ
-భద్రాద్రి రాముడు తెలంగాణలో ...
-శ్రీ రాముడి భూములు ఆంధ్రాలో....
-పరిపాలనా సమస్యలు,గిరిజనుల ఇబ్బందులు
-డంపింగ్ యార్డ్ కు సైతం స్థలం లేని దుస్థితి
-చారిత్రక అనుబంధం ప్రస్తావించిన మంత్రి తుమ్మల



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా , తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు రేవంత్ రెడ్డి లకు తెలంగాణ వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు బుధవారం కీలక లేఖ రాశారు. ఆంధ్రప్రదేశ్లో జిల్లాల పునర్విభజన నేపథ్యంలో భద్రాచలం పరిసర ఐదు గ్రామాలను తెలంగాణ రాష్ట్రంలో కలపాలని, పునర్విభజన చట్టంలోని ఉభయ రాష్ట్రాల చర్చల సందర్భంగా ఈ అంశాన్ని సానుకూలంగా చర్చించి తెలుగు ప్రజల ముఖ్యంగా భద్రాద్రి, ఐదు గ్రామాల ప్రజల తీరని వేతలు తీర్చేలా ప్రత్యేక చొరవ చూపాలని మంత్రి తుమ్మల విన్నవించారు. పునర్విభజన చట్టంలోని భద్రాచలం పట్టణాన్ని ఆనుకుని ఉన్న యాటపాక, కన్నాయిగూడెం, పిచుకలపాడు, పురుషోత్తపట్నం, గుండాల పంచాయతీలను తిరిగి తెలంగాణ రాష్ట్రానికి చేర్చే అంశాన్ని పరిశీలించాలని కేంద్ర ప్రభుత్వాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు.

**భద్రాచలం చారిత్రక అనుబంధం....**

తుమ్మల లేఖలో పేర్కొన్న వివరాల ప్రకారం2014 రాష్ట్ర విభజన సమయంలో భద్రాచలం పట్టణం తెలంగాణలోకి వచ్చినప్పటికీ, దీని చుట్టుపక్కల ఉన్న ఐదు గ్రామ పంచాయతీలను ఆంధ్రప్రదేశ్లో కలిపారని పేర్కొన్నారు.

**గిరిజనుల కష్టాలు - అంతర్రాష్ట్ర తనిఖీలు**

ఈ గ్రామాల ప్రజలు, ముఖ్యంగా ఆదివాసీ కుటుంబాలు, ఆరోగ్యం విద్య రవాణా వంటి అవసరాల కోసం సహజంగానే భద్రాచలం పైనే ఆధారపడుతున్నారని తుమ్మల వివ రించారు.అయితే రాష్ట్ర సరిహద్దు మార్పుతో ప్రతి చిన్న పనికీ అంతర్రాష్ట్ర తనిఖీలు,వైద్య అత్యవస రాల్లో ఆలస్యం, పాఠశాలలు, హాస్టళ్లకు చేరడంలో ఇబ్బందులు, అభివృద్ధి పనుల్లో అధికార పరిధి గందరగోళం లాంటివి ప్రజలను తీవ్రంగా వేధిస్తున్నాయని మంత్రి తుమ్మల వెల్లడించారు.

**తీవ్రవాద ప్రభావిత ప్రాంతం- సమన్వయ లోపం**

ఈ మండలాల పరిధి ఎల్‌డబ్ల్యూఈ (LWE) సున్నిత ప్రాంతం కావడంతో శాంతిభద్రతల సమన్వయంలో రెండు రాష్ట్రాలకు సవాళ్లు పెరిగాయని తుమ్మల తన లేఖలో స్పష్టం చేశారు. పరిపాలనా సులభతరం కోసం ఈ ప్రాంతం ఒకే రాష్ట్రానికి చెందడం ఉత్తమమని ఆయన అభిప్రాయపడ్డారు.

**దేవస్థానం భూములు ఏపీలో ....**

ప్రసిద్ధ భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం తెలంగాణలో ఉండగా, అనుబంధ ఆలయ ఆస్తులు, భూములు పురుషోత్తపట్నం ఆంధ్రప్రదేశ్లో ఉండటం వల్ల రికార్డులు, పరిపాలన, అభివృద్ధి ప్రణాళికల్లో చిక్కులు ఎదురవుతున్నాయని తుమ్మల పేర్కొన్నారు.డంపింగ్ యార్డ్, ఇతర దేవాలయ అవసరాల కోసం భూములు అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు ఉన్నాయని వివరించారు.

ప్రస్తుతం భద్రాచలం పట్టణం మాత్రమే ఇక్కడ ఉందని ఐదు గ్రామాలను తెలంగాణలో కలిపి భద్రాచలానికి అనుసంధానం చేస్తే భద్రాద్రి రామయ్య ఆలయం అభివృద్ధి, గిరిజన సాంప్రదాయ చారిత్రాత్మక వైభవం అలారారుతుందన్నారు. ప్రస్తుతం తెలంగాణ మధ్యలో ఆంధ్ర మళ్ళీ తెలంగాణ ఉండటం వల్ల అనేక చిక్కులు ఎదురవుతున్నాయని ప్రస్తావించారు.

**ప్రజల దశాబ్దాల డిమాండ్ - రాజకీయ కోణం కాదని స్పష్టం**

గత పదేళ్లుగా ఈ గ్రామాల కలయికపై గిరిజన సమాజం, ప్రజా సంఘాలు,స్థానిక గ్రామ సభల నుంచి తరచూ అభ్యర్థనలు వస్తూనే ఉన్నాయని, ఇది రాజకీయ కోణం కాదని , పూర్తిగా ప్రజల మనోభావాలు, పరిపాలనా ప్రయోజనాలపై ఆధారపడిన డిమాండ్ అని తుమ్మల లేఖలో చెప్పారు.

**ఏపీ జిల్లాల పునర్వ్యవస్థీకరణ నేపథ్యంలో పరిశీలించాలని అభ్యర్థన**


ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న జిల్లా సరిహద్దుల పునర్విభజన ప్రక్రియను దృష్టిలో ఉంచుకుని, ఈ ఐదు గ్రామాలను ఆంధ్రప్రదేశ్ నుంచి మినహాయించి, కేంద్ర ప్రభుత్వం సహకారంతో వాటిని తెలంగాణకు పునరుద్ధరించే అంశాన్ని పరిశీలించాలని తుమ్మల కోరారు.

**"ప్రజల దశాబ్దాల ఆకాంక్షకు న్యాయం చేయాలి"- తుమ్మల విశ్వాసం**

దశాబ్ద కాలంగా తెలంగాణ లోని భద్రాచలం ఐదు పరిసర గ్రామాల ప్రజలు ఆకాంక్ష నెరవేర్చేలా అటు కేంద్ర ప్రభుత్వం ఇటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెద్ద మనసుతో అంగీకరించాలని మంత్రి తుమ్మల అభ్యర్థించారు. రెండు రాష్ట్రాల కలసి పని చేసే భావంతో ఈ అంశం పరిష్కార దిశగా అడుగులు పడతాయని తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల ఇబ్బందులు రెవిన్యూ శాంతి పద్ధతుల సమస్యలు పరిష్కారానికి ఈ అవకాశం ఎంతగానో ఉపయోగపడుతుందని తుమ్మల పేర్కొన్నారు. భద్రాద్రి రాముడు తెలంగాణలో భూములు మాత్రం ఏపీలో ఉండటంవల్ల రామయ్య సేవలకు తీవ్ర విఘాతం కలుగుతుందన్నారు. పునరుభజన చట్టం ఉభయ రాష్ట్రాల చర్చలలో కేంద్రం ప్రభుత్వం ఈ అంశాన్ని సానుకూలంగా చర్చించి భద్రాచలం పట్టణానికి పరిసర గ్రామాలను అనుసంధానం చేసేలా ప్రత్యేక చొరవ చూపాలని కోరారు.

# సామినేని రామారావు కుటుంబానికి మాజీ ఎంపీ నామ పరామర్శ

**చింతకాని//ఖమ్మం,సూర్య మేజర్ న్యూస్...**



ఇటీవల దారుణ హత్యకు గురైన చింతకాని మండలం పాతర్లపాడు గ్రామ మాజీ సర్పంచ్, సీపీఎం సీనియర్ నేత సామినేని రామారావు కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఫోన్ ద్వారా పరామర్శించారు. బుధవారం నాడు మండల బీ.ఆర్.యస్ పార్టీ నాయకులు మంకెన రమేష్, వంకాయలపాటి లచ్చయ్య, గురిజాల హనుమంతరావు, బొడ్డు వెంకట్రామయ్య, సామినేని అప్పారావు, పాపిటి రంగారావు, సామినేని బాబురావు, గడ్డం శ్రీనివాసరావు, వేముల నర్సయ్య తదితరులు రామారావు నివాసానికి వెళ్లిన సందర్భంలో అక్కడ నుండి మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు కు ఫోన్ చేసి రామారావు కుమారుడు సామినేని విజయ్‌తో మాట్లాడించారు. మాజీ ఎంపీ నామ వారితో మాట్లాడుతూ జరిగిన ఘటన తనను తీవ్ర ఆవేదనకు గురి చేసిందని, కుటుంబ సభ్యులు అందరూ ధైర్యంగా ఉండాలని సూచించారు. రామారావు వంటి సీనియర్ రాజకీయ నాయకుడిని కోల్పోవడం అటు పార్టీకి, ప్రజా ఉద్యమానికి పెద్ద నష్టం అని అన్నారు. తనతో ఫోన్‌లో మాట్లాడిన రామారావు కుటుంబ సభ్యులకు ఆత్మస్థైర్యం కల్పించారు. రామారావు హత్యను నామ తీవ్రంగా ఖండిస్తూ, దోషులను త్వరితగతిన పట్టుకుని కఠినంగా శిక్షించాలంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని, అధికారులను డిమాండ్ చేశారు.ప్రజా నాయకులపై ఇలాంటి దాడులు ప్రజాస్వామ్యానికి మచ్చ అని వ్యాఖ్యానించారు. రామారావు ఆత్మకు శాంతి చేకూరాలని నామ ఆకాంక్షించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ఇంటింటా తిరుగుతున్న

-పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్
-బచ్చలకూరి నాగరాజు బృంద

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గం సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు జూబ్లీ హిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు అధ్వర్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా వెంగళరావు నగర్ డివిజన్ పరిధిలోని 127 బూత్ లో ఉప ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం చేతి గుర్తు పైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఎన్నికల ప్రచారంలో ఇంటింటా తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరుతున్నారు. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుంది

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



మేరా యువ భారత్ ( మినిస్ట్రీ అఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ ) వారి సహకారంతో పువ్వాడ నగర్ జాగృతి యూత్ అసోసియేషన్ వారు బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. అబ్బాయిలకు కబడ్డీ, బ్యాడ్మింటన్ (షటిల్), పరుగు వంటి క్రీడలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ఖమ్మం జిల్లా డివైఎస్ఓ ( జిల్లా యువజన మరియు క్రీడా సంస్థ ) అధికారి టీ. సునీల్ రెడ్డి విద్యార్థులతో మాట్లాడుతూ క్రీడలు ఆడడం వల్ల జ్ఞాపకశక్తి పెంపొందించడం, మానసిక ఒత్తిడి తగ్గించుకోవడం, మరియు చెడు అలవాట్లకు బానిస కాకుండా ఉండడం వంటి మానసిక ఉల్లాసం ఆరోగ్యానికి ఎంతో దోహదపడుతుందని టి. సునీల్ రెడ్డి అన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు టీ. సునీల్ రెడ్డి మరియు యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సయ్యద్ షారుఖ్ ఇమ్రాన్ వారి చేతుల మీదుగా మొదటి మరియు ద్వితీయ బహుమతులు మెడల్స్, సర్టిఫికెట్స్, షీల్డ్ ఇవ్వడం జరిగింది.

# గోకుల కృష్ణ సేవా సమితి భవనంలో గ్రంథాలయం ప్రారంభించిన మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



గోకుల కృష్ణ సేవా సమితి భవనంలో గ్రంథాలయం,స్టడీ హాల్, గెస్ట్ రూములు, డైనింగ్ హాల్ ప్రారంభోత్సవం చేసిన మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం యాదవ : ఖమ్మం మధుర నగర్ లో గోకుల్ కృష్ణ సేవా సమితి ట్రస్ట్ భవనంలో ఇప్పటికే రాయితీతో బీసీ విద్యార్థులకు హాస్టల్ వసతి సౌకర్యం కల్పిస్తూ సేవలు నిర్వహిస్తున్న ట్రస్ట్ చైర్మన్ కూరాకుల నాగభూషణం యాదవ్ మరో ముందడుగు వేసి బుధవారం గ్రంథాలయం ,స్టడీ హాల్, నూతన డైనింగ్ హాల్, కిచెన్ తదితర రూములు నిర్మాణం చేసి విద్యార్థుల సౌకర్యార్థం మరిన్ని సేవలను అందించేందుకు కార్తీక పౌర్ణమి పర్వదినం పురస్కరించుకొని ప్రారంభించారు. బుధవారం సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం ట్రస్ట్ ఆధ్వర్యంలో హాస్టల్ తో పాటు గ్రంథాలయం, ఇంటర్నెట్, కంప్యూటర్ సేవలు తదితర సౌకర్యాలను బీసీ విద్యార్థులకు అందుబాటులో ఉంచి వారిని ఉన్నత స్థాయిలోకి తీసుకొచ్చేందుకు మా వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని, దీనికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని ఇప్పటికే సహకరించిన పెద్దలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వైస్ చైర్మన్ వేర్ల వరప్రసాద్ యాదవ్, ట్రస్టు సభ్యులు పాశం వెంకయ్య యాదవ్, తెలంగాణ యాదవ్ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కోటి లింగయ్య యాదవ్, గుమ్మా రోశయ్య యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ భారీ మల్సూర్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు చిత్తారు ఇందుమతి యాదవ్, జిల్లా నాయకులు చిత్తారు శ్రీనివాసరావు యాదవ్ తదితరులు పాల్గొన్నారు

విలేకరులు కావలెను
సూర్య దినపత్రికలో పనిచేయుటకు
కొత్తగూడెం టౌన్, కొత్తగూడెం అర్బన్, కొత్తగూడెం కలెక్టరేట్, పాల్వంచ రూరల్, భద్రాచలం టౌన్, మణుగూరు రూరల్, చంద్రుగొండ
వివరాలకు : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో : మహమ్మద్ షఫీ
సెల్: 97047 43255



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com





భద్రాద్రి కొత్తగూడెం
గురువారం 06, నవంబర్ 2025


# లారీల క్రిందపడి నలగాల్సిందేనా...

- ప్రధాన రహదారిని పూర్తిగా ఆక్రమించిన లారీలు
- ప్రాణసంకటంగా మారిన.. ప్రయాణం
- ఇసుక లారీలతో...ఇబ్బందులు
- ద్విచక్ర వాహనాలకు దారి ఇవ్వని లారీలు
- ప్రమాదాలు జరిగితే బాధ్యులు ఎవరు.??
- అధికారుల ఆదేశాలు భేఖాతార్



మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్) - నియోజకవర్గంలో లారీలు ప్రధాన రహదారులను ఆక్రమించి ప్రజలకు ఇబ్బందులు కలగజేస్తున్నాయి.. ఒక విధంగా చెప్పాలంటే ఇసుక మాఫియా రెచ్చిపోతోంది. సామాన్య మానవులు రోడ్లపైకి రావాలంటే భయబ్రాంతులకు గురవుతున్నారు. రోడ్డు పైకి వచ్చిన తర్వాత తిరిగి ఇంటికి వెళ్తామా అని బిక్కుబిక్కుమంటూ ప్రయాణం సాగిస్తున్నారు.

2 లో..

# ఆలయాల్లో కార్తీక శోభ..

జ్వాలాతోరణంతో సర్వపాపహరణం...
శివ కేశవుల సమక్షంలో గంగా హారతి...
కోనేరులో దీపోత్సవం....
-శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ రోహిత్ రాజ్...



2 లో..





# డియంఎఫ్టి నిధులపై జిల్లా మంత్రులు స్పందించాలి



-ఎప్పుడూ..ప్రజల పక్షానే పోరాడుతాం
-తెలంగాణ భవన్ ను చట్టపరంగా స్వాధీనం చేసుకుంటాం
- క్యాంపు కార్యాలయాల ముట్టడి యధాతధం
-పినపాకలో నల్ల బ్యాడ్జీలతో నిరసన



2 లో..

మణుగూరు ఆర్ సి, సూర్య(మేజర్ న్యూస్) – జిల్లా మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్(డిఎంఎఫ్టి)నిధులపై జిల్లా మంత్రులు స్పందించాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన సూర్య పత్రికతో మాట్లాడారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలను ఈనెల 7వతేదీ శుక్రవారం ముట్టడి కార్యక్రమంలో బీర్ఎస్ శ్రేణులు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# గిరిజన ఉద్యమ కెరటం ‘ధర్మ’

-జిల్లా ప్రజలకు ‘ధర్మ అందించిన సేవలు చిరస్మరణీయం
-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని



2 లో..

# తుల్జా భవాని జాతర ఏర్పాటుకు స్థలం, నిధులు కేటాయించాలి

**-వైరా ఎమ్మెల్యేను కలిసిన జిల్లా బంజారా సంఘాల జేఏసీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్**
**హైదరాబాద్‌కు తరలివెళ్లిన ఉద్యోగ, ఉపాధ్యాయ, సాధులు, బంజార సంఘాల నాయకులు**





లక్ష్మీదేవి పల్లి సూర్య (మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో బంజారాల ఆరాధ్య దైవమైన సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్, శ్రీశ్రీశ్రీ తుల్జా భవాని జాతర ఏర్పాటుకు చేయుట గురించి కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, తెలంగాణ అటవీ శాఖ బోర్డు సభ్యులు, వైరా నియోజకవర్గ శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బంజారా సంఘాల జేఏసీ చైర్మన్ డాక్టర్ శంకర్ నాయక్, వైస్ చైర్మన్ బానోత్ వీరు నాయక్‌ల ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం అందచేశారు. జిల్లాకు చెందిన బంజారా ఉపాధ్యాయ, ఉద్యోగ, సాధులు, బంజారా సంఘాల నాయకులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు సుమారు 50 మందికిపైగా హైదరాబాద్‌కు తరలి వెళ్లి రాందాస్‌నాయక్‌ను కలిశారు. ఈ సందర్భంగా శంకర్‌నాయక్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బంజారాల ఆరాధ్య దైవాలకు సంబంధించి ఎటువంటి ఆలయాలు, జాతర స్థలాలు లేవని, దీనివల్ల ప్రతీ యేటా జాతరలు నిర్వహించేందుకు బంజారా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి బంజారాలు కీలకపాత్ర పోషించారని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 4 లక్షలకు పైగా బంజారా జనాభా ఉన్నారని పేర్కొన్నారు. గతంలో జిల్లా కేంద్రంలోని రేగళ్ల ప్రాంతంలో కొంత స్థలాన్ని ప్రభుత్వం కేటాయించినప్పటికీ అనివార్య కారణాల వల్ల ఆలయ నిర్మాణం జరగలేదని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. సంత్ శ్రీశ్రీశ్రీ సేవా లాల్ మహారాజ్, శ్రీశ్రీశ్రీ తుల్జా భవాని ఆలయ నిర్మాణంతోపాటు జాతర నిర్వహణ కోసం అవసరమైన స్థలాన్ని అన్ని అనుమతులతో ప్రభుత్వం కేటాయించే విధంగా కృషి చేయడంతోపాటు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయాలని, అవసరమైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ మేరకు స్పందించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి త్వరితగతిన అన్ని అనుమతులతో స్థలం కేటాయించడంతోపాటు జాతర నిర్వహణకు అవసరమైన నిధులు, సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం జేఏసీ నాయకులు మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్‌ను కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బంజారాలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను విన్నవించారు. శ్రీశ్రీశ్రీ తుల్జా భవాని జాతర ఏర్పాటుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగదంబసేన వ్యవస్థాపక అధ్యక్షులు తేజావత్ రాములు, సాధుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నూనావత్ శంకర్, బిచ్చ సాధు, వస్రాం సాధు, బంజారా భవన్ పాల్వంచ కమిటీ నాయకులు భూక్య చందు, బానోత్ రాము, జిల్లా జేఏసీ నాయకులు ధరావత్ కాన్షీరాం, బానోత్ రమేష్, డాక్టర్ వెంకట్, జాటోత్ భరత్, టిఎస్‌టిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘ జిల్లా అధ్యక్షులు బి.మోహన్, సపావత్ బాలకృష్ణ, జర్పుల బిక్కులాల్, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు మాళోత్ శివ నాయక్, ధరావత్ కృష్ణ, ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ కేశవ్ నాయక్, ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి గుగులోత్ మోహన్ నాయక్, చండ్రుగొండ మండల అధ్యక్షులు భూక్య రాందాస్ రాథోడ్, జిల్లా నాయకులు బానోత్ చందర్ నాయక్, ఏజెన్సీ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బానోత్ లాల్‌సింగ్ నాయక్, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు గుగులోత్ భద్రు నాయక్, భారతీయ గోర్‌బంజారా ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బానోత్ దుర్గా ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బోడ గణేష్, గుగులోత్ కోటి, బానోత్ రాము, జర్నలిస్టు సంఘాల నాయకులు బానోత్ నాగేశ్వరరావు, బానోత్ రమేష్, ధరావత్ వెంకన్న, బీఆర్‌ఎస్ నాయకులు మూడ్ జయరాం నాయక్, బీజేపీ లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు మాళోత్ గాంధీనాయక్, సీపీఐ నాయకులు మాళోత్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గెలుపు ఖాయం

**-ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్**






ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) -జూబ్లీహిల్స్ లో బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గెలుపు తధ్యమని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే, పార్టీ ఇంచార్జ్ బానోత్ హరిప్రియ నాయక్ ధీమా వ్యక్తంచేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకి మద్దతుగా యూసుఫ్ గూడా ఇంచార్జ్ రాజ్యసభసభ్యులు వద్దిరాజు రవిచంద్ర నేతృత్వంలో బానోత్ హరిప్రియ నాయక్ ఇల్లందు నియోజకవర్గ భారతరాష్ట్ర సమితి పార్టీశ్రేణులతో కలిసి నేతాజీ నగర్, యూసుఫ్ గూడా, వెంకటాద్రినగర్లో బుధవారం విస్తృత పర్యటన నిర్వహించి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ మాట్లాడుతూ...రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం దివాలా తీసిందని, చేసిన పనులు చెప్పుకోలేని దౌర్భాగ్య పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నదని ఎద్దేవా చేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ఫలితాలతో కాంగ్రెస్ పతనం ఖాయమని జూబ్లీహిల్స్ లో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాగంటి గోపీనాథ్ చేసిన అభివృద్ధి పనులే భారీమెజార్టీతో ఘనవిజయం సాధిస్తాయని ధీమా వ్యక్తంచేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో ప్రజల నుండి అపూర్వ స్పందన లభిస్తోందని, ప్రజలంతా ఇప్పుడు అసలైన మార్పు కోసం ఎదురుచూస్తున్నారని, బిఆర్ఎస్ పార్టీ విజయడంకా జూబ్లీహిల్స్ నుంచే మొదలవుతుందని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు సిలివేరి సత్యనారాయణ, లకావత్ దేవిలాలు నాయక్, యూసుఫ్ గూడె ఇంచార్జ్ యూసుఫ్, ఇల్లందు నియోజకవర్గ సోషల్ మీడియా, యువజన నాయకులు గిన్నారపు రాజేష్, కొంటూ రవికాంత్, గుడిబండ్ల శ్యామ్, వారరమేష్, భూక్యా సురేష్, ఇంతియాజ్, షేక్ చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# డియంఎఫ్టి నిధులపై

## జిల్లా మంత్రులు స్పందించాలి

అయితే పినపాక నియోజకవర్గ పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉన్నందున ఎక్కడివారు తమ దినచర్యఖిల్లోనే ఉంటూ నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయాలని కోరారు. ప్రజల పక్షాన నిలబడి మాట్లాడినందుకే దాడులకు పాల్పడ్డారన్నారు. తెలంగాణా భవన్ ను చట్టపరంగానే స్వాధీనం చేసుకుంటామని ధీమా వ్యక్తంచేశారు. న్యాయ వ్యవస్థపై నమ్మకం లేకపోవడం వల్లనే దాడులు చేశారన్నారు.జిల్లాలోని మిగతా క్యాంపు కార్యాలయాలను బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ముట్టడించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లాలోని రోడ్ల గుంతలపై పెట్టిన డిజిటల్ క్యాంపెనింగ్ మణుగూరులోని అంబేద్కర్ సెంటర్ నుండి బాంబే కాలనీ వరకు రూ,12 కోట్ల వ్యయంతో నిర్మించే రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాన్నారు.నిత్యం ప్రజలకోసమే కష్టిస్తామని..ప్రజా పక్షాన నిరంతరం పోరాడతామన్నారు.

# లారీల క్రింద నలగాల్సిందేనా..



ఏదో ఒక భారీ ప్రమాదం జరిగిన తర్వాత రక్షణ చర్యలు చేపట్టే ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. మణుగూరు నుండి ఏడూళ్ల బయ్యారం వరకు సుమారు 15 కిలోమీటర్లు ప్రయాణం ప్రాణసంకటంగా మారింది.గత మూడు రోజులుగా అయితే కనీసం ద్విచక్ర వాహనంపై వెళ్లేందుకు కూడా లారీ డ్రైవర్లు దారి ఇవ్వడ%శీ% లేదు.ఏ వాహనదారులైన లారీ పక్కకు వెళ్లాలంటే ఎప్పుడు లారీ మీదకు వస్తుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది.పెద్ద వాహనంపై ఉన్నామన్న ధీమాతో లారీ డ్రైవర్ల దూకుడుతో జన%శీ% బెంబేలెత్తిపోతున్నారు.ఈ మధ్య కాలంలో వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న ప్రమాదాలను చూస్తున్న ప్రయాణించాలంటేనే భయపడి పోతున్నారు.ఇంకో విషయం ఏమిటంటే కొంతమంది లారీ డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలను నడుపుతున్నారు.పోలీసులు ఎంత వారించినా మళ్లీ షరా మామూలే.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి లారీలను నియంత్రించి తమ ప్రాణాలను రక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

# సేవా రత్న అవార్డు 2025 కు ఎంపికైన డాక్టర్ చంటి ముదిరాజ్

**-అభినందనలు తెలిపిన పొన్నెకంటి**

**కొత్తగూడెం సూర్య(మేజర్ న్యూస్)-** సమాచార హక్కు చట్టం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ కి ఢిల్లీ నుండి ప్రతిష్టాత్మక "సేవా రత్న అవార్డు 2025"లభించడం గర్వకారణంగా ఉందని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నెకంటి సంజీవరాజు ఓ ప్రకటనలో తెలిపారు.సామాజిక సేవారంగంలో విశేష సేవలందించి ప్రజా హక్కుల సాధనలో నిరంతరం పోరాటం చేస్తూ సేవాస్ఫూర్తితో ముందుకు సాగుతూ సమాజానికి మార్గదర్శకుడిగా నిలిచి ఈ అవార్డుకు ఎంపిక కావడం ప్రతి తెలంగాణ వాదికి గర్వకారణమని ఆయన తెలిపారు.



# జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గెలుపు ఖాయం

**-ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్**





ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) -జూబ్లీహిల్స్ లో బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గెలుపు తథ్యమని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే, పార్టీ ఇంచార్జ్ బానోత్ హరిప్రియ నాయక్ ధీమా వ్యక్తంచేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకి మద్దతుగా యూసుఫ్ గూడా ఇంచార్జ్ రాజ్యసభసభ్యులు వద్దిరాజు రవిచంద్ర నేతృత్వంలో బానోత్ హరిప్రియ నాయక్ ఇల్లందు నియోజకవర్గ భారతరాష్ట్ర సమితి పార్టీశ్రేణులతో కలిసి నేతాజీ నగర్, యూసుఫ్ గూడా, వెంకటాద్రినగర్లో బుధవారం విస్తృత పర్యటన నిర్వహించి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ మాట్లాడుతూ...రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం దివాలా తీసిందని, చేసిన పనులు చెప్పుకోలేని దౌర్భాగ్య పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నదని ఎద్దేవా చేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ఫలితాలతో కాంగ్రెస్ పతనం ఖాయమని జూబ్లీహిల్స్ లో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాగంటి గోపీనాథ్ చేసిన అభివృద్ధి పనులే భారీమెజార్టీతో ఘనవిజయం సాధిస్తాయని ధీమా వ్యక్తంచేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో ప్రజల నుండి అపూర్వ స్పందన లభిస్తోందని, ప్రజలంతా ఇప్పుడు అసలైన మార్పు కోసం ఎదురుచూస్తున్నారని, బిఆర్ఎస్ పార్టీ విజయదుంకా జూబ్లీహిల్స్ నుంచే మొదలవుతుందని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు సిలివేరి సత్యనారాయణ, లకావత్ దేవిలాలు నాయక్, యూసుఫ్ గూడె ఇంచార్జ్ యూసుఫ్, ఇల్లందు నియోజకవర్గ సోషల్ మీడియా, యువజన నాయకులు గిన్నారపు రాజేష్, కొంటూ రవికాంత్, గుడిబండ్ల శ్యామ్, వారరమేష్, భూక్యా సురేష్, ఇంతియాజ్, షేక్ చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావుని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియ



ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) – తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ ఇటీవలే కొద్దిరోజుల క్రితం పరమవదించగా బుధవారం ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బానోత్ హరిప్రియ నాయక్ ఇల్లందు పార్టీశ్రేణులతో కలిసి హైదరాబాదులోని హరీష్ రావు స్వగృహానికి వెళ్ళి పరామర్శించారు. ఈ మేరకు సత్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించడం జరిగింది. పరామర్శించిన వారిలో తెలంగాణ ఉద్యమ నాయకులు సిలివేరి సత్యనారాయణ, లకావత్ దేవిలాలు నాయక్, ఇల్లందు నియోజకవర్గ సోషల్ మీడియా, యువజన నాయకులు గిన్నారపు రాజేష్, కొంటూ రవికాంత్, గుడిబండ్ల శ్యామ్, వారరమేష్, భుఖ్య సురేష్, ఇంతియాజ్, షేక్ చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# అన్నవరం సత్యదేవుని దర్శించుకున్న ఎమ్మెల్యే కోరం దంపతులు



ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)– ఆంధ్రప్రదేశ్ కాకినాడ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం సత్యదేవుని సన్నిధిలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యబిలక్ష్మీ దంపతులు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించీ స్వామివారిని దర్శించుకున్నారు. వారితో పాటు మడుగు సాంబమూర్తి, బొల్లా సూర్యం, చిల్లా శ్రీనివాస్, గంధ సదానందం, చిట్టిబాబు దంపతులు కార్తీకపౌర్ణమి సందర్భంగా సత్యనారాయణ స్వామివ్రతం ఆచరించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం గర్భాలయంలో ఉన్న స్వామివారిని వారంతా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# గిరిజన ఉద్యమ కెరటం 'ధర్మ'

**-జిల్లా ప్రజలకు 'ధర్మ' అందించిన సేవలు చిరస్మరణీయం**
**-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని**





సుజాతనగర్, సూర్య(మేజర్ న్యూస్) – గిరిజనముల సంక్షేమం, హక్కుల పరిరక్షణకోసం గుగులోత్ ధర్మ నిర్వహించిన ఉద్యమాలు నేటితరానికి ఆదర్శమని, ఆయనలేని లోటు తీర్చలేనిదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు, గిరిజన నేత గుగులోత్ ధర్మ ద్వితీయ వర్ధంతి సందర్భంగా సుజాతనగర్ మండలంలోని మంగపేట గ్రామంలో ఏర్పాటు చేసిన ధర్మ విగ్రహావిష్కరణ, సంతాపసభలో అయన పాల్గొని మాట్లాడారు. గుగులోత్ ధర్మ ఉమ్మడి ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు ఉద్యమాలకు దిక్సూచిలాంటివారని, ఎన్నో ప్రజా, రైతు, గిరిజనోద్యమాలకు నాయకత్వం వహించారని, ప్రజలకు ఒక్కతాటిపైకి తెచ్చి ప్రజా ఉద్యమాలు నిర్మించడం ద్వారా సమస్యల పరిష్కరంకోసం నిరంతరం శ్రమించాడని కొనియాడారు. అనంతరం విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మండల నాయకులు భూక్యా దస్రు, కుమారి హన్మంతరావు, జక్కుల రాములు పాల్గొన్నారు.

# ప్రైవేటు విద్యాసంస్థల క్రీడా పోటీలు ప్రారంభించిన విద్యాశాఖ అధికారి



పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్) – పాల్వంచలోని అన్ని ప్రైవేటు పాఠశాలల క్రీడలను ఆడమ్స్ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ఎంఈఓ శ్రీరామమూర్తి బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల పాఠశాలల విద్యార్థులు పాల్గొని మార్చి పాస్టు నిర్వహించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులు ఉల్లాసంగా ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొంటేనే వారి మానసిక పరివర్తన చెంది చదువుల్లో రాణిస్తారని తెలియజేశారు. ఈ యొక్క క్రీడా కార్యక్రమములో అన్ని పాల్వంచ ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు పాల్గొని వారు తమ తమ ప్రతిభను కనబరిచారు. ముఖ్యంగా విద్యార్థులు క్రికెట్ , కబాడీ, కోకో వంటి క్రీడల్లో పాల్గొని ఎంతో ఉత్సాహంగా తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ క్రీడా ఉత్సవంలో పాల్వంచలోని అన్ని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు పాల్గొని ఎంతో ఘనంగా క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఇటువంటి క్రీడలను మళ్లీమళ్లీ నిర్వహించాలని వారు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# పీవీకే 5పరిధిలో అడవిలో 5బి బోర్ హెూల్స్ ఏర్పాటు

**-పరిశీలించిన ఐ ఎన్ టీ యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్**



కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్) – కొత్తగూడెం ఏరియాలోని పీవీకే 5 పరిధిలో గని నుండి సుమారు మూడు నుండి నాలుగు కిలోమీటర్ ల దూరంలో దట్టమైన అడవిలో నాలుగు బోర్ హెూల్స్ ను ఏర్పాటు చేయడం జరిగినది. ఈ బోర్ హెూల్స్ నుండి ఫిల్టర్ బెడ్ కు నీటిని తీసుకొని కాలనీలకు సరఫరా చేస్తారు. ఆ బోర్ హెూల్స్ వద్ద సరిపడ సిబ్బందిని ఏర్పాటు చేయకపోవడం వల్ల ఒంటరిగా పనిచేసే కార్మికులు బిక్కు బిక్కుమంటూ భయం భయంగా డ్యూటీలు చేయవలసి వస్తున్నది. గని యాజమాన్యం , ఎస్ అండ్ పీసీ డిపార్ట్మెంట్ వారు గాని సరిపడ మ్యాన్ పవర్ ను ఏర్పాటు చేయాలనీ ఐ ఎన్ టీ యు సి యూనియన్ ద్వారా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ గని మేనేజర్ శ్యామ్ ప్రసాద్ ను కోరడం జరిగినది. అదేవిదంగా గనిలో కార్మికులు ఎదురుకొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని మేనేజర్ ను కోరడం జరిగినది.పివికె 5పరిధిలో అడవిలో ఏర్పాటు చేసిన 5బి బోర్ హెూల్స్ ఐ ఎన్ టీ యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ పరిశీలించారు. వెంటనే స్పందించిన మేనేజర్ ట్రామింగ్ పనులకు వెళ్లే కార్మికుల సమస్యలు, అదేవిదంగా బోర్ హెూల్స్ వద్ద సరిపడ మ్యాన్ పవర్ ను త్వరలో ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగినది. 5బి బోర్ హెూల్స్ వద్ద పనిచేసే ఆపరేటర్స్ కు పని ప్రదేశాలకు వెళ్లే రోడ్ ను మరమ్మతులు చేయాలనీ, ఆపరేటర్స్ వుండే షెల్టర్ లో గేట్ లు ఫ్యాన్ లు ఏర్పాటు చేయాలనీ కోరడం జరిగినది.వెంటనే స్పందించిన మేనేజర్ ట్రామింగ్ పనులకు వెళ్లే కార్మికుల సమస్యలు, అదేవిదంగా బోర్ హెూల్స్ వద్ద సరిపడ మ్యాన్ పవర్ నుమరియు వారికీ వసతుకేను త్వరలో ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమం లో ఐ ఎన్ టీ యు సి నాయకులు ఎండీ రజాక్ వైస్ ప్రెసిడెంట్, చిలక రాజయ్య, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ వందేళ్ల ఉత్సావాలకు శ్రమజీవుల విరాళం

**రూ 100116 అందజేసిన పెద్ద బజార్ హమాలీ వర్కర్స్ యూనియన్**
**-శ్రామికుల ఎర్ర జెండాను మరింత ఎరుపెక్కిద్దాం**
**-అన్ని వర్గాల ప్రజలు శతవసంతోత్సవాల్లో భాగస్వామ్యం కావాలి**
**-సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**





కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్) – డిసెంబర్ 26న ఖమ్మం నగరంలో సిపిఐ శతవసంతల ముగింపు సందర్బంగా జరిగే బహిరంగ సభ, ఉత్సావాల జయప్రదం కోసం అన్నివర్గాల నుంచి సంపూర్ణ సహకారం అందుతోంది. ఉత్సావాల జయప్రదానికి తాము సైతం అంటూ పట్టణంలోని పెద్ద బజార్ హమాలీ వర్కర్స్ యూనియన్ సభ్యులు తమ శ్రమఫలితం నుంచి కూడబెట్టిన రూ.100116లను బుధవారం కార్మిక అడ్డాలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషాకు అందించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ కార్మికులు, శ్రామికులు, కర్షకులు, పేదవర్గాల జెండా ఎర్ర జెండానేని, వందేళ్లుగా ఎర్ర జెండాను మోస్తూ తమ సమస్యల పరిస్కారంకోసం అలుపెరగని పోరాటాలు చేస్తున్నారన్నారు. శ్రామికుల ఎర్ర జెండాను మరింత ఎరుపెక్కించి బలమైన ఉద్యమాలు నిర్మించడం ద్వారా ప్రజావ్యతిరేక పాలకుల మెడలు వంచాలని పిలుపునిచ్చారు. సిపిఐ వందేళ్ల ఉత్సావాల సందర్భంగా ఖమ్మంలో ఐదు లక్షల మందితో జరిగే బహిరంగ సభ, ఉత్సావాలను సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు కదలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, కార్యదర్శి గెడ్డాడు నగేష్, మాజీ కౌన్సిలర్ సత్యనారాయణాచారి, హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, తరాల రాజు, నీలం మొగలి, వెలిశాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

---

# ఇందిరా భవన్ మీద తిరిగి కాంగ్రెస్ పతాకం ఎగరడం చారిత్రాత్మక ఘట్టం

**-ఆ కార్యాలయం చరిత్ర ఏంటో నియోజకవర్గంలోని ప్రజానీకానికి ఎరుకే**
**- మా ఆస్తి మా హక్కు అందుకే కాంగ్రెస్ శ్రేణులు తెగించారు-తిరగబడ్డారు**
**-పార్టీ కార్యాలయం స్వాధీనం పై గుండాల అధ్యక్షులు ముత్యమాచారీ స్పందన**



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– కాంగ్రెస్ పార్టీ బిబిఫార్మ్ పై, కార్యకర్తల చెమటోడ్చిన చెమటచుక్కల కష్టంపై ఆనాడు రేగా కాంతారావు ఎమ్మెల్యేగా గెలిచి, కాంగ్రెస్ పార్టీని విడిచి నాటి టిఆర్ఎస్ లోకి వెళ్లిన తరువాత, పార్టీకి ప్రతీకగా ఉన్న మణుగూరు ఇందిరా భవన్‌ను సైతం తెలంగాణ భవన్ గా మార్చి అక్కడి జెండాలు, ఫర్నిచర్, బోర్డులు మార్పులు చేర్పులు చేసిన విషయం అందరికీ తెలిసిందే అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోడెం ముత్యమాచారీ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ అన్యాయానికి, కాంగ్రెస్ కార్యకర్తలు ముగింపు పలుకుతూ పెద్ద ఎత్తున ర్యాలీగా వెళ్లి బి ఆర్ఎస్ పార్టీ జెండాలు, ఫర్నిచర్, బోర్డులు బయటకు తీసి, ఆ భవనంపై తిరిగి కాంగ్రెస్ జెండా ఎగరవేయడం శుభపరిణామమని కార్యకర్తల కృషి ఫలితంగా ఇందిరా భవన్ తిరిగి కాంగ్రెస్ పతాకం కిందకు రావడం హర్షనీయమని అన్నారు. ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డి హథ్ సే హాథ్ జోడో పేరుతో పినపాక నియోజకవర్గంలో పాదయాత్ర చేసిన సందర్భంగా మణుగూరు కేంద్రంలో ఆనాడు పీసీసీ అధ్యక్షుడిగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కార్యకర్తల కృషితో నిర్మించిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ను తిరిగి స్వాధీనం చేసుకుంటామని అప్పట్లో స్పష్టం చేశారని తెలిపారు. వారి మాటలకు,వారి ఆశయాలకు అనుగుణంగానే నేడు పార్టీ కార్యాలయాన్ని కాంగ్రెస్ శ్రేణులు స్వాధీనం చేసుకున్నారని, ఈ పరిణామం కాంగ్రెస్ ఆత్మగౌరవం తిరిగి గెలిచిన క్షణమని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో జిల్లా పార్టీ అధ్యక్షులు పొదేం వీరయ్య సహకారం, స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ తిరిగి ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నదని అన్నారు.

---

# ఓట్ చోరీ సంతకాల సేకరణ పత్రాలను డిసిసి అధ్యక్షులకు అందించిన కాంగ్రెస్ కార్యకర్తలు



పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్) –ఏ. ఐ. సీ. సి నాయకులు రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు గత నెలలో పాల్వంచలో ఓట్ చోరి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సంగతి తెలిసిందే. పాల్వంచలో పీసీసీ అధ్యక్షులు సూచనల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలో సంతకాల సేకరణ పీసీసీ మెంబర్, ఐ. యన్. టీ. యూ. సి భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు జలీల్, ఐ. యన్. టీ. యూ. సీ పాల్వంచ పట్టణ అధ్యక్ష్య, కార్యదర్శులు బాణోత్ బాలు నాయక్, శనగ రామచందర్ రావు అధ్వర్యంలో నిర్వించిన ప్రతులను బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్యకు ఆయన క్యాంప్ కార్యాలయం భద్రచలంలో అందచేసారు. జిల్లా వ్యాప్తంగా సేకరించిన ఓట్ చోరి సంతకాల సేకరణ ప్రతులను గురువారం పీసీసీ అధ్యక్షులకు అందచేస్తామని పొదెం వీరయ్య తెలిపారు.ఇటీవలే ఆదివాసి కాంగ్రెస్ పార్టికి మెంబర్ గా ఎన్నికైన పొదెం వీరయ్యను మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపి, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో పీసీసి మెంబర్ షేక్ అబ్దుల్ జలీల్, ఐ. యన్. టీ. యూ. సి పాల్వంచ పట్టణ అధ్యక్ష్య, కార్యదర్శులు బాలునాయక్, రామచందర్ రావు, లాలు నాయక్,నరేష్ నాయక్ లు పాల్గొన్నారు.

---

# జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం తథ్యం

**-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**
**-నవీన్ యాదవ్ గెలుపుకై కొత్వాల, పాల్వంచ సుజాతనగర్ కాంగ్రెస్ నాయకులు ప్రచారం**



పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్) – హైదరాబాద్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరగనున్న ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వి నవీన్ యాదవ్ విజయం తథ్యం అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. నవీన్ యాదవ్ విజయాన్ని కాంక్షిస్తూ రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస రెడ్డి ఆదేశాల మేరకు కొత్తగూడెం నియోజకవర్గంలోని పాల్వంచ, సుజాతనగర్ మండలాలకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు హైదరాబాదులో ప్రచారానికి వెళ్లారు.బుధవారం జూబ్లీహిల్స్ లోని నియోజకవర్గ పరిధిలో బోరబండ,రాజు నగర్ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను కొత్వాలతో పాటు కాంగ్రెస్ నాయకులు కలిసి ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలతో కాంగ్రెస్ గెలుపు ఖాయం అన్నారు. ఈ కార్యక్రమాల్లో పాల్వంచ మాజీ జడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య,కొత్తగూడెం సొసైటీ అధ్యక్షులు మండే వీర హనుమంతరావు, పాల్వంచ సుజాతనగర్ మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, చింతలపూడి శేఖర్,ఆర్టీఏ మెంబర్ బాదర్ల జోషి,కాంగ్రెస్ నాయకులు రిటైర్డ్ ఏడీఈ వై వెంకటేశ్వరరావు, కొత్తగూడెం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య రాంబాబు, నాయకులు కాపా శ్రీనివాసరావు, ఎస్ కే అబీద్, చిమట నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావు తండ్రికి అశ్వారావుపేట బిఆర్ఎస్ నాయకుల నివాళి



అశ్వారావుపేటఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్ )– మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మరణం పట్ల అశ్వారావుపేట బిఆర్ఎస్ నాయకులు సంతాపం తెలిపారు. హైదరాబాద్‌లోని వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అశ్వారావుపేట బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు, సంపూర్ణ నియోజకవర్గ యువజన అధ్యక్షుడు మోహన్ ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

# సేవా రత్న అవార్డు 2025 కు ఎంపికైన డాక్టర్ చంటి ముదిరాజ్

**–అభినందనలు తెలిపిన పొన్నెకంటి**



**కొత్తగూడెం సూర్య(మేజర్ న్యూస్)–** సమాచార హక్కు చట్టం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ కి ఢిల్లీ నుండి ప్రతిష్టాత్మక "సేవా రత్న అవార్డు 2025"లభించడం గర్వకారణంగా ఉందని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నెకంటి సంజీవరాజు ఓ ప్రకటనలో తెలిపారు.సామాజిక సేవారంగంలో విశేష సేవలందించి ప్రజా హక్కుల సాధనలో నిరంతరం పోరాటం చేస్తూ సేవాస్ఫూర్తితో ముందుకు సాగుతూ సమాజానికి మార్గదర్శకుడిగా నిలిచి ఈ అవార్డుకు ఎంపిక కావడం ప్రతి తెలంగాణ వాదికి గర్వకారణమని ఆయన తెలిపారు.

# ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి

**-సిపిఐ ఎంఎల్ పార్టీ కరపత్రాల పంపిణీ**



పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్) - పత్తి పై కేంద్ర ప్రభుత్వం పెట్టిన ఆంక్షలు ఎత్తివేయాలని పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూ ఈనెల 10న చలో కలెక్టరేట్ జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పాల్వంచ మండల కార్యదర్శి కల్తి రాములమ్మ డివిజన్ నాయకులు ఎం వెంకటేశ్వర్లు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం సామ్రాజ్యవాద దేశమైన అమెరికా తో ఒప్పందంలో భాగంగా మన దేశంలో పండించిన పత్తి కి గిట్టుబాటు ధర లేకుండా చేయడం కోసం ఎకరానికి 5 క్వింటాలే కొంటామని ఆంక్షలు పెట్టడాన్నీ వ్యతిరేకిస్తూ నవంబర్ 10 న కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ పాల్వంచ మండలం రేగులగూడెం చంద్రాల గూడెం గ్రామాలలో కరపత్రాలతో విస్తృత ప్రచార నిర్వహించడం జరిగింది. పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని తుఫానులతో నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ 25వేలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని, పత్తి చింతాకు రూ 10 వేలు, వరి రూ 3 వేలు, మొక్కజొన్న రూ 3 వేలు క్వింటాలకు ధర నిర్ణయించాలని కోరారు. ప్రత్తిని మార్కెట్లో నే కొనుగోలు చేయాలని పత్తి కోసం బ్లాక్ లో ఏర్పాటు చేసిన కౌంటర్లను రద్దు చేయాలని పర్మిషన్లు ఉన్న వాళ్లు తూకాల పేరుతో తరుగు పేరుతో హమాలీ పేరుతో రైతుల్ని మోసం చేయడానికి వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు. పంటలు నష్టపోయిన రైతులకు సొసైటీలో తీసుకున్న రుణాలు మాఫీ చేయాలని తిరిగి కొత్త రుణాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 10న చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని ధర్నాను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజయ్య నరసింహ సుగుణ మల్లేష్ రాములు ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికైన ఉమ్మడి జిల్లా జట్టు







చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని సి ఇ ఆర్ క్లబ్ లో నిర్వహించిన ఎస్. జి.ఎఫ్.అండర్ 14, అండర్ 17, బాల బాలికలకు ఉమ్మడి జిల్లా రెజ్లింగ్ జిల్లా జట్టు ఎంపిక పోటీలకు ఉమ్మడి జిల్లాలలోని పలు పాఠశాలలకు చెందిన 100మంది రెజ్లింగ్ క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ ఎంపిక పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా స్పెషల్ బ్రాంచ్ పోలీస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల,బాలికలంతా చదువుతోపాటు క్రీడ పట్ల ఆసక్తి కనబరచాలని తద్వారాక్రమశిక్షణ, ఆరోగ్యం తో పాటు ప్రభుత్వం కల్పిస్తున్న క్రీడా రిజర్వేషన్ ద్వారా ఉన్నత చదువులకు , ఉద్యోగాలు ఉపయోగపడుతుందని తెలిపారు. బాల, బాలికలకు వయస్సు, బరువును అనుసరించి బాల,బాలికలకు పలు విభాగాలలో పోటీలలో నిర్వహించగా పోటీలలో తలపడి అత్యంత ప్రతిభ కనబరిచి గెలుపొందిన బాలబాలికలను ఉమ్మడి జిల్లారెజ్లింగ్ జట్టుకు ఎంపిక చేయడం జరిగింది. వివరాలను వెల్లడిస్తూ అండర్ - 14 బాలుర విభాగం 35 కేజీ బి .తరుణ్, 38 కేజీ జి. రాహుల్, 41 కేజీ కే. కౌశిక్, 48 కేజీ పి .శివరాం అండర్ 14 బాలికల విభాగంలో 33 కేజీ కే.ప్రేరణ లక్ష్మీ ప్రసన్న, 39 కేజీ జి.తేజస్విరి, 42 కేజీ కే.దివ్యశ్రీ, 46 కేజీ కె. మానస, 50 కేజీ జీ.పురందేశ్వరి,అండర్ 17 బాలుర విభాగము లో 45 కేజీ బి. విగ్నేష్, 48 కేజీ కే. లిఖిత్ చరణ్, 51 కేజీ జి .బాలకృష్ణ, 55 కేజీ భరత్ కుమార్, 60 కేజీ పి .సందీప్, 65 కేజీ పి .రిషి, 71 కేజీ బి .సంపత్, అండర్ 17 బాలికల విభాగం 40 కేజీ కే .పావని, 43 కేజీ పీ .సమీరా, 46 కేజీ డి .దీక్షిత, 49 కేజీ ఏ.శ్రావ్య, 57 కేజీ జి.హారిక, 65 కేజీ వి. సాయి శృతి 69 కేజీ ఆర్ .గీత ఆర్షిని, అండర్ 17 గ్రీకోరోమన్ స్టైల్ బాలుర విభాగము 45 కేజీ బీ. జగపతి, 48 కేజీ బి .గణేష్, 51 కేజీ ఎల్. అరుణ్ , 55 కేజీ జి .సంతోష్, 60 కేజీ బి .అరుణ్, 71 కేజీ బి. చరణ్, 80 కేజీ టి.భాను రాష్ట్రస్థాయి రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొంటారు. జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి వాసిరెడ్డి నరేష్ ఆధ్వర్యంలో, జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.కాశీ హుస్సేన్ పర్యవేక్షణలో జరిగిన ఎంపిక పోటీల కార్యక్రమంలో చుంచుపల్లి ఎస్సై రమణారెడ్డి, పి.డీలు స్టెల్లా,మోతిలాల్, రవి , వెంకన్న ,రజిని ,కవిత, రెజ్లింగ్ జాతీయ క్రీడాకారుడు ఏ వెంకటప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ప్రచారంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తో గద్దల రమేష్



పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్) -హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప-ఎన్నిక సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలపరచిన ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కొరకు బుధవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో షేక్ పేట్ డివిజన్ ఇంచార్జ్ టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ గద్దల రమేష్ పాల్గొని ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గద్ద రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కొరకు తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి ఒక్కరికి వివరిస్తూ జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి జరగాలంటే అది ఒక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుతోనే సాధ్యమవుతుందని నియోజక వర్గ ఓటర్లకు వివరించారు.

# కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు



జూలూరుపాడు,సూర్య (మేజర్ న్యూస్) కార్తీకపౌర్ణమి సందర్భంగా బుధవారం మండలంలోని పాపకొల్లు,కాకర్ల గ్రామాల్లోని దేవాలయాల్లో భక్తులు తెల్లవారుజాము నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు.పాపకొల్లు గ్రామంలోని కాకతీయుల కాలం నాటి శ్రీ ఉమా సోమ లింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా పలు గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.తెల్లవారుజాము నుంచే ఆలయానికి భక్తులు పోటెత్తారు.ఉమా సోమ లింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.మహిళలు ఆలయ ప్రాంగణంలో తులసి, ఉసిరి చెట్ల వద్ద దీపారాధనలో పాల్గొని ప్రమీదలను వెలిగించారు. ఆలయ అర్చకులు భక్తులతో పూజలు చేయించారు. కాకర్ల గ్రామంలోని పాలగుట్టపై స్వయంభుగా వెలసిన శ్రీ రుక్మిణి సమేత సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో పవిత్ర కార్తీక మాసం పౌర్ణమి ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేసారు.కాకర్ల పరిసర గ్రామాల భక్తులు ఆలయ ధ్వజస్తంభం వద్ద దీపారాధనలో పాల్గొన్నారు. కాకర్ల గ్రామ భక్తులు ఎడ్లబండ్లు,ట్రాక్టర్ లకు ప్రభలను అలంకరించి మేళ తాళాలతో ఊరేగింపుగా వేణుగోపాల స్వామి ఆలయం వద్దకు చేరుకుని ఆలయం చుట్టు ప్రదక్షిణ చేసారు.అనంతరం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.ఆలయాల కమిటీ సభ్యులు భక్తుల కొరకు అన్ని ఏర్పాట్లను చేసి పర్యవేక్షించారు.



# అశ్వారావుపేట రహదారి దుస్థితిపై యువకుడి వీడియో చర్చనీయాంశం







అశ్వారావుపేట: ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్ ) స్థానిక యువకుడు అశ్వారావుపేట రహదారి పరిస్థితిపై సోషల్ మీడియాలో వీడియో పోస్ట్ చేయడంతో అది చర్చనీయాంశంగా మారింది. రహదారిపై దుమ్ము అధికంగా ఉండడం వల్ల ప్రయాణికులు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నాడు. రాళ్లు ఎగిరి వాహనాలను, షాపుల అద్దాలను తాకుతున్నాయని, వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని ఆ వీడియోలో తెలిపారు. రోడ్డు పక్కన వ్యాపారం చేసే వారంతా దుమ్ము, దుర్వాసనతో రోజూ ఇబ్బంది పడుతున్నారని, అధికారులు పరిస్థితిని గమనించాలనే అభ్యర్థన కూడా ఆయన వ్యక్తం చేశాడు. రెండు సంవత్సరాలుగా రహదారి పనులు కొనసాగుతున్నప్పటికీ పూర్తి కాకపోవడం వల్ల ప్రజల్లో అసంతృప్తి నెలకొంది. అభివృద్ధి పేరుతో పనులు ప్రారంభించినప్పటికీ అవి ఆలస్యమవుతుండడం స్థానికుల ఆందోళనకు కారణమవుతోంది. వర్షాలు పడినప్పుడు బురద, పొడి రోజుల్లో దుమ్ము ఈ రెండు పరిస్థితులు ప్రజలకు సమస్యలుగా మారాయని వారు చెబుతున్నారు. ఇప్పటికే పలువురు మీడియా సంస్థలు కూడా ఈ సమస్యపై కథనాలు ప్రచురించినా, గణనీయమైన మార్పు కనిపించలేదని ప్రజలు అంటున్నారు. రహదారి పక్కన నిల్వ ఉన్న మురుగు నీటితో దుర్వాసన వ్యాపిస్తోందని, దానివల్ల రోగాలు వస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని రహదారి పనులు త్వరగా పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు అని తెలిపాడు.

## బారాజల కర్మాగారంలో ఉద్యోగం ఇప్పిస్తానని లక్షలతో హుడాయించిన కుల సంఘ నాయకుడు



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) అశ్వాపురం మండల కేంద్రానికి చెందిన కుల సంఘ నాయకుడు భద్రాచలం పేపర్ బోర్డులో ఉద్యోగి మరో వ్యక్తి కలిసి ఇల్లందు మండలానికి చెందిన నిలవేణి ప్రశాంత్ కుమార్ కి వారికున్న పరిచయాలతో కి మణుగూరు హెవీ వాటర్ ప్లాంట్ లో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికి ఉద్యోగానికి రూ 7 లక్షలు , మూడు తులాల బంగారం బాధితుల తల్లిదండ్రుల నుండి స్వీకరించాడని వారు వాపోయారు. ఉద్యోగ విషయంలో సంవత్సరం నుండి ఈ విషయంపై అనేక దఫాలుగా అతనిని అడిగినప్పటికీ దాటవేస్తూ, హెవీ వాటర్ ప్లాంట్ కాలనీలో నకిలీ వ్యక్తులతోఇంటర్వ్యూ చేయించి సెలెక్ట్ అయినట్లు ప్రకటించారు. తమ ఆశలు నెరవేరయని ఆనందంతో వారు తెలియజేయడంతో అదే కాలనీలో క్వార్టర్ అలాట్మెంట్ అయిందని నమ్మబలికారు.ఇదంతా బూటకమని తెలియడంతో ఈ విషయంపై అట్టి వ్యక్తితో చరవాణిలో మాట్లాడటానికి ప్రయత్నించగా ఆయన అందుబాటు లేకపోవడంతో. ప్రశాంత్ కుమార్ తండ్రి, సోదరి అను శక్తి నగర్ లో అతని తల్లిదండ్రు ఇంటి



ముందు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకుంటామని బైటయించారు. ఈ విషయం తెలుసుకున్న అశ్వాపురం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వారిని పోలీస్ స్టేషన్ కి తరలించారు. పూర్తి కథనాలతో త్వరలో....

# శాస్త్రీయ విద్య ద్వారానే సమ సమాజం సిద్ధిస్తుంది



**– కాంపాటి పృథ్వీ**

ఇల్లందు ఆర్ సీ, సూర్య (మేజర్ న్యూస్)–
పి డి యస్ యూ విద్యార్థి ఉద్యమ నిర్మాత జెసిఎస్ ప్రసాద్, విప్లవ ఉపాధ్యాయుడు మాజీ ఎమ్మెల్సీ నీలం రామచంద్రయ్యలు సమ సమాజాన్ని కోరినందుకు, దోపిడి వ్యవస్థ మారాలి అన్నందుకు ఆనాటి ఇందిరా ప్రభుత్వం ఎమర్జెన్సీ విధించి విప్లవకారులను నిర్ధాక్షిణంగా చంపివేసి బూటకపు ఎన్కౌంటర్ల కట్టు కథలు అల్లారని పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ ,అఖిల భారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న అన్నారు. బుధవారం పిడిఎస్యు ఆధ్వర్యంలో జేసిఎస్ ప్రసాద్,నీలం రామచంద్రయ్య లు అమరత్వం చెందిన చీకటి గండ్ల అడవిలో తాత్కాలిక స్థూపాన్ని ఏర్పాటు చేసి పూలమాలలతో నివాళు లర్పించారు. బిగిపిడికిలి జెండాను పి డి యస్ యూ జిల్లా నాయకులు గంగాధర గణేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి జిల్లా నాయకులు తరుణ్ అధ్యక్షత వహించగా కాంపాటి పృథ్వీ బుర్ర వెంకన్న, అజ్మీర బిచ్చ, యాకూబ్ షావలి మాట్లాడుతూ విద్య లేకుండా ఈ దేశ పీడిత వర్గాలకు విముక్తి తెలియదని, సమాన విద్య లేనిదే సమసమాజం సాధ్యం రాదని కానీ పాలక ప్రభుత్వాలు పేద మధ్యతరగతి వర్గాలకు విద్యను దూరం చేస్తున్నాయని అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్యా కేంద్రీకరణ కార్పొరేట్ ఈకరణ కాసాయికరణలను వేగవంతం చేయడానికి జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చి భారతీయ విజ్ఞాన వ్యవస్థ పేరు తో హిందుత్వ భావాలను పాఠ్యాంశాలలో చేర్చి డార్లింగ్ జీవపరిణామ సిద్ధాంతాన్ని పెరిగే టేబుల్స్ లాంటి తొలగించి శాస్త్రీయ దృక్పథాన్ని లేకుండా చేస్తూ కులాల పేరుతో,మతాల పేరుతో సమాజాన్ని విచ్ఛిన్నం చేసి దేశ సంపదను కొద్దిమంది సంపన్నుల చేతిలో పెట్టి వారికి అనుకూలమైన విద్యా విధాన రూపకల్పనను తయారు చేస్తున్నారని అన్నారు. ఈ కారణాలతోనే పాఠశాలలో విద్యా ప్రమాణాలు లేకుండా, పేద ప్రజలకు నాణ్యమైన విద్య దొరకకుండా ఆనక ప్రభుత్వాలు కుట్రలు చేస్తున్నాయని అన్నారు. 50 ఏళ్ల క్రితం ఈ సమాజం మారాలని ప్రాణాలర్పించిన విద్యార్థి అమరవీరుల స్ఫూర్తిని కొనసాగించేందుకు నేటి తరం విద్యార్థులు ప్రభుత్వ వైఫల్యాలను ప్రభుత్వ విధానాలను అడుగడుగునా ప్రశ్నిస్తూ విద్యార్థి పోరాటాలను మునుముందుకు తీసుకపోవాలని వారు పిలుపునిచ్చారు. నేటి నుండి నవంబర్ 11 వరకు విద్యార్థి అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను జరుపుకోవాలని వారు విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి డి యస్ యూ నాయకులు బుర్ర వీరభద్రం, శ్రావణి,వనజ,తబిత, మహేష్ నాగరాజు,సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## వాహనం ఢీకొని యువకుడు మృతి



అశ్వారావుపేట, ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్) : అశ్వారావుపేట మండలంలోని బచ్చువారిగూడెం పంచాయతీ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆసువారిగూడెం గ్రామానికి చెందిన మడివి వరుణ్ (20) అనే యువకుడు వాహనం ఢీకొట్టడంతో దుర్మరణం చెందాడు. స్థానికుల వివరాల ప్రకారం, వరుణ్ బచ్చువారిగూడెం వైపు వెళ్తుండగా పెదవాగు ప్రాజెక్టు రహదారిలో ఎదురుగా వచ్చిన మిల్లర్ వాహనం ఢీకొట్టింది. తలకు, శరీరానికి తీవ్రమైన గాయాల కారణంగా అతను అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. గ్రామంలో యువకుడి మృతితో విషాదఛాయలు అలుముకున్నాయి.

## నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ నేతల ప్రచారం



**–ప్రచారంలో పాల్గొన్న అల్లాడి నరసింహారావు,మాలోత్ మంగీలాల్**

జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) – జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఓబీసీ అధ్యక్షులు అల్లాడి నరసింహారావు,జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్ విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. నియోజకవర్గ పరిధిలోని మధురానగర్ డివిజన్ పలు వార్డుల్లోని ప్రజలకు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓటు వేసి భారీ విజయాన్ని అందివ్వాలని కోరారు.తద్వారా ప్రజలు రాష్ట్రంలో అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన వారవుతారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడుగోపు రామకృష్ణ(ఆర్కే),గుగులోతు రాంబాబు, వాంకుడోత్ కిషన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాగంటి సునీత గెలుపు కొరకు లకావత్ గిరిబాబు ప్రచారం

**–ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే గొంతుకను గెలిపించాలని ఓటర్లకు మనవి**

జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉపఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత కు మద్దతుగా



బిఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు,ఖమ్మం పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా వెంగళరావు నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేపట్టిన ర్యాలీలో గిరిబాబు,నాగరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సునీతను గెలిపిచడం ద్వారా ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే వ్యక్తిని అసెంబ్లీ కి పంపిన వారమవుతామని పేర్కొన్నారు.బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో అనేక ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషిచేసామని తెలిపారు.నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేస్తుందన్నారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధికి మాగంటి గోపీనాథ్ చేసిన సేవలు మరువలేనివని గోపీనాథ్ సేవలు కొనసాగాలంటే నవంబర్ 11న జరిగే ఎన్నికల్లో ఈవీఎం మిషన్ పై 3వ నెంబర్ కారు గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత ను గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు, వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముత్యాల వెంకటప్పారావు, బానోత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పోరు వీరుని చరిత్రకు అక్షర రూపం

**-సాహసోపేతంగా జీవించినద వారే వీరోచిత మరణం పొందుతారు..**
**-హత్య రాజకీయాలతో ప్రజా పోరాటాలని ఆపలేరు...**
**-సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ......**
**-కమ్యూనిస్టులపై నేటికీ కొనసాగుతున్న దాడులు నిర్బంధాలు..**
**- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు...**



భద్రాచలంఆర్ సి, సూర్య( మేజర్ న్యూస్ ):ఆదివాసి బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం బూడిద భూస్వామి పెట్టుబడి దారి దోపిడీ నుండి బలహీన వర్గ ప్రజలను రక్షించేందుకు ఉద్యమ పాఠాలు నేర్పించి పోరాటాల బాటలో నడిపించి భద్రాచలం ఏజెన్సీలో విప్లవ పునాదులను నిర్మించిన బత్తుల భీష్మారావు పోరాట చరిత్రను ఆయన సతీమణి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు హైమావతి అక్షర రూపాన్ని ఇవ్వటం అభినందనీయమని సాహసోపేతంగా జీవించిన వారే వీరోచిత మరణం పొందుతారు అనటానికి బండారు చంద్రరావు భీష్మారావ్ శ్యామల వెంకట్ రెడ్డి వంటి నాయకులే ప్రత్యక్ష నిదర్శనం అని సిపిఐ ఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లే అన్నారు..

భద్రాచలం లో జరిగిన భీష్మ రావు 40వ వర్ధంతి సభ పుస్తకావిష్కరణ కార్యక్రమ%శీ% పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అధ్యక్షత న జరిగినది.. బుధవారం జరిగిన కార్యక్రమానికి సిపిఎం కేంద్ర పోలిట్ బ్యూరో సభ్యులు తమ్మినేని వీరభద్రం ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు... 1985 నవంబర్ 5న విప్లవం కోసం పనిచేసే భీష్మ రావు చందర్రావుని అత్యంత కిరాతకంగా హత్య చేసి విప్లవానికి పుట్టిన వికృత శిశువులు అని పీపుల్స్ వారు మరోసారి రుజువు చేశారని తమ్మినేని తీవ్రంగా విమర్శించారు. నాటి నుండి నేటి వరకు కమ్యూనిస్టు నాయకులపై నిర్బంధాలు దాడులు కొనసాగుతూనే ఉన్నాయని అన్నారు. ఇన్ని నిర్బంధాలు ఎదురైనా ఎంతమంది నాయకులను హతమార్చిన ఈ దేశానికి ప్రత్యాయం కమ్యూనిస్టులేనని అన్నారు. రోజురోజుకీ పెరుగుతున్న మతోన్మాదానికి కమ్యూనిజం పరిష్కారం అని అని తమ్మినేని స్పష్టం చేశారు. అధికారం కోసం బిజెపి ఎంతకైనా దిగజారుతుంది అనటానికి ఎమ్మెల్యేలను ప్రజాప్రతినిధులను కొనుగోలు చేయడం నుండి చివరికి ఓటర్లను మాయం చేస్తే స్థితికి దిగజారారని బీహార్ లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో 64 లక్షల ఓట్లను చోరీ చేశారంటే బిజెపి రాజకీయ దిగజారుతనం ఏ స్థాయిలో ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదని అన్నారు. అధికారం కోసం కావలసిన అడ్డదారులన్నీ తొక్కే బిజెపిని నివారించేందుకే ఇండియా బ్లాక్ ని ఏర్పాటు చేశామని అన్నారు. అమరవీరుల పోరాట చరిత్రను అధ్యయనం చేస్తూ వారి త్యాగాలను స్మరించుకుంటూ పార్టీని అభివృద్ధి చేయడమే మన ముందు ఉన్న తక్షణ కర్తవ్యం అని తమ్మినేని ఈ సందర్భంగా కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

**-హత్యా రాజకీయాలతో ప్రజా పోరాటాలను ఆపలేరు..**

80 దశకంలోనే అంటరానితనంపై భీష్మ రావు చందర్రావు వంటి కమ్యూనిస్టు నాయకులు ఉద్యమాలను నిర్మించాలని ఓపక్క బూర్జువ భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తూనే గ్రామాలలో కుల వ్యవస్థకు వ్యతిరేకంగా ఉద్యమ నిర్మించారని అటువంటి విప్లవ వీరులను అంతమొందించి విప్లవాని అణిచివేయాలనుకోవడం పగటి కలలేనని ఒక వీరుడు మరణిస్తే వందల మంది విప్లవకారులు పుట్టుకొస్తారని సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లే అన్నారు. భీష్మ రావు వంటి విప్లవ నాయకుల చరిత్రలు ఈ నేటి తరం యువతకు తెలుసుకునేందుకు పుస్తక రూపంలో వారి చరిత్రను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని అన్నారు. భీష్మ రావు మరణించి 40 సంవత్సరాలు గడిచిన నేటికీ ఈ ప్రాంత ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని దానికి ఒకే ఒక కారణం ఆయన చేసిన బడుగు బలహీన వర్గ పోరాటాలేనని స్పష్టం చేశారు. రాష్ట్రంలో మతోన్మాద శక్తులను విస్తరించకుండా నివారించేందుకే జూబ్లీహిల్స్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి సిపిఎం మద్దతు ఇచ్చిందని అన్నారు. దేశ ప్రజల మధ్య చిచ్చులు పెట్టి మత రంగులు పూసి కుల మతాల మధ్య విభేదాలు సృష్టించి అధికారం నిలుపుకోవాలని బిజెపి చూస్తుందని అటువంటి బిజెపి ఎత్తుగడలకు కమ్యూనిస్టులే ప్రతినియమని ప్రజా పోరాటాల ద్వారానే బిజెపిని నివారించాలని కోరారు. కమ్యూనిస్టుల ఎదుగుదలను చూసి ఓర్వలేకనే నాటినని నేటి వరకు ఇంకా దాడులు చేస్తూ అత్యా రాజకీయాలను కొనసాగిస్తున్నారని ఈ నేపథ్యంలోనే ఇటీవల ఖమ్మం జిల్లా రైతు సంఘం నాయకులు సామినేని రామారావును సైతం హత్య చేశారని అచ్చులతో దాడులతో కమ్యూనిస్టులు భయపడాలని వెస్లీ స్పష్టం చేశారు. అమరవీరుల స్ఫూర్తితో పార్టీని అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని అన్నారు.

**-నేటికీ కొనసాగుతున్న హత్యా రాజకీయాలు...**

ప్రజా సమస్యలపై నిరంతరాయంగా పోరాటాలు నిర్వహిస్తున్న కమ్యూనిస్టులపై ఇటు మావోయిస్టులు మరోపక్క బూర్జువ రాజకీయ పార్టీ నాయకులు నేటికీ హత్య రాజకీయాలను కొనసాగిస్తున్నారని పోతినేని సుదర్శన్ రావు ఆరోపించారు. ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి కోసం దూపుడికి గురవుతున్న దళిత గిరిజన ప్రజానీకం కోసం పోరాటాలు నిర్వహించిన చందర్రావు భీష్మ రావు వంటి నాయకులను కిరాతకంగా హత్య చేసి 40 సంవత్సరాలు గడిచిన నేటికీ ఈ ప్రాంత ప్రజల గుండెల్లో వారు చిరంజీవిగా నిలిచారని అన్నారు. నాయకులను ఎంతమంది ఇచ్చి విప్లవాన్ని అణిచివేయాలనుకోవడం అరచేతితో సూర్యకాంతిని ఆపటమేనని ఎద్దేవా చేశారు. ఖమ్మం జిల్లాలో సామినేని రామారావుని హత్య కూడా ముమ్మాటికి రాజకీయ హత్య అని ఆ గ్రామంలో పార్టీ ఎదుగుదలను చూసి ఓర్వలేక బూర్జువ పార్టీ నాయకులు పథకం ప్రకారం హత్య చేశారని అన్నారు. ఎన్నికలలో ఓట్లు సీట్లు తగ్గితే తగ్గి ఉండొచ్చేమో గాని ఈ ప్రాంత ప్రజల గుండెల్లో కమ్యూనిస్టులు ఎప్పటికీ కొలువై ఉంటారని భవిష్యత్తులో ప్రజా పోరాటాల ద్వారా పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తామని పోతిని ధీమా వ్యక్తం చేశారు.

అనంతరం భీష్మరావు సతిమణి భక్తుల హైమావతి సీనియర్ నాయకులు పి సోమయ్య రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నున్న నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు బుగ్గ వీటి సరళ, అన్నవరపు కనకయ్య, ఏ. జె. రమేష్, శ్రీరామ్ నాయక్, బుర్రి ప్రసాద్, పార్టీ సీనియర్ నాయకులు మాజీ డిసిసిబి అధ్యక్షులు యలమంచి రవికుమార్,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ సత్యనారాయణ, మండలపు జ్యోతి బ్రహ్మచారి ఎం.బి. నర్సారెడ్డి, కారం పుల్లయ్య, బాలరాజు,శ్రీనివాస్, పిట్టల రవి,పార్టీ భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, సున్నం గంగ, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా భవన్ కాంగ్రెస్ పార్టీ రెక్కల కష్టం

**- మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య.**



**అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)**

మణుగూరులో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని టిఆర్ఎస్ పార్టీ ఆక్రమించుకున్న దాన్ని తిరిగి స్వాధీనం చేసుకున్న సందర్భంగా మండల కేంద్రంలో ఓరుగంటి వీరయ్య భవన్లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచీ గెలవగానే పార్టీ కార్యాలయాన్ని కబ్జా చేయడానికి శ్రీకారం చుట్టిన ఘనత రేగాకాంతారావుది అని ఆరోపించారు. ఆరోజుల్లో రేగాకాంతారావు అంటే ఎవరో తెలియని నిన్ను కార్యకర్తలు కస్టపడి గెలిపిస్తే అన్నం పెట్టినోడికి సున్నం పెట్టినట్లు కార్యకర్తల కష్టాన్ని, ఆస్తిని దోచుకోజూసిన పాపి కాంతారావు అని అన్నారు. పాలిచ్చిన తల్లి రొమ్ము పై తన్నినట్లు కాంగ్రెస్ పార్టీని విడిచి నాటి టిఆర్ఎస్ లోకి వెళుతూ, పార్టీకి ప్రతీకగా ఉన్న మణుగూరు ఇందిరా భవన్ను సైతం తెలంగాణ భవన్ గా రంగులు మార్చి కబ్జా చేసిన ఘనుడు ఈ రేగ కాంతారావు అని, నియోజకవర్గ ప్రజలకు తెలిసిన సత్యమేనని అన్నారు. కార్యాలయం స్వాదీనం చేసుకునే విషయంలో కార్యకర్తల నిర్ణయం ముమ్మాటికీ సబబే అని అన్యాయంగా ఆక్రమించిన కార్యాలయాన్ని తిరిగి స్వాదీనం చేసుకోడానికి సరైన సమయంకోసం ఇన్నాళ్లు వేచిచూశారని, ఇప్పటికైనా తమ ఆస్తి తమకు దక్కినందుకు కార్యకర్తలు ఆనందంలో ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ను తిరిగి స్వాధీనం చేసుకుంటామని అప్పట్లో కాంగ్రెస్ పెద్దలు స్పష్టం చేశారని, అది కార్యకర్తలు నెరవేర్చారని చెపుతూ కార్యాలయ భవనం కాంగ్రెస్ పార్టీదే అనడానికి అన్ని ఆధారాలు ఉన్నాయని, ఇకనైనా మీ అహంకార మాటలు తగ్గించుకొని తప్పయిందని పక్కకి జరగడం మేలని, ఇది కాంగ్రెస్ శ్రేణుల ఆత్మగౌరవానికి సంబంధించిన విషయమనీ, మీరు పెట్టే అక్రమకేసులకు తమ కార్యకర్తలు భయపడతారని అనుకోవటం మీ అవివేకం ఈ విషయంలో ఎంతవరకు వెళ్ళడానికైనా సిద్ధమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, బట్టా సత్యనారాయణ లంకమల్ల కొండలరావు, గాదె వెంకటరెడ్డి, మాదినేని రాంబాబు, ఎక్కటి సత్యనారాయణ రెడ్డి, సబ్కా చిన వీరయ్య, కాకా రాములు, బచ్చు వెంకటరమణ, సోడి వెంకటేశ్వర్లు, తోట సత్యనారాయణ, కన్నెబోయిన నాగరాజు, బేతం బాబు, బొబ్బాల వీరన్న, వేముల విజయ్, మేకల అంజిబాబు, బూతం వెంకన్న, గొల్లపల్లి నరేష్, రావులపల్లి నరసింహారావు, ఎస్ కే. మోసీన్ కోలా శశికాంత్, షారుక్ పాషా, మారం మల్లిఖార్జున రావు, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజ్ మొహమ్మద్ జాన్ బీ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



**కొత్తగూడెం సింగరేణి సూర్య (మేజర్ న్యూస్) –**

రాజ్ మొహమ్మద్ జాన్ బీ స్వచ్ఛంద సేవ సంస్థ రుద్రంపూర్ వారి సహకారంతో గరీబుపేట యూత్ ఆధ్వర్యంలో ఖమ్మం శరత్ మాక్సివిజన్మ రియు హైదరాబాద్ యశోద హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచితంగ మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం లో కంటి సమస్యలు గుండె ఈసీజీ జనరల్ మెడిసిన్ బోన్ డేన్సిటీ పరీక్షలు ఉచితంగా చేయడం జరిగింది ఈ క్యాంపు ద్వారా 10 మందికి ఉచిత కంటి ఆపరేషన్ నిమిత్తం ఖమ్మం తరలించడం జరిగింది, ఈ క్యాంపు ఉద్దేశించి వారు మాట్లాడుతూ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా పేద ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన టెస్టులు చేయించుకోవడానికి ఈ అవకాశం కల్పించిన రాజ్ మహమ్మద్ జాన్ బి స్వచ్ఛంద సేవా సంస్థకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఐ ఎన్ టి యు సి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డీ రజాక్, స్వచ్ఛంద సేవ సంస్థ డైరెక్టర్ పాషా జునైద్, కొమరయ్య, పంచాయితీ సెక్రటరీ రోహిణి,కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకన్న,లక్ష్మణ్,ఉపేందర్,వీరభద్రం, రామ్మూర్తి, వెంకటేష్, కళ్యాణ్,టీ వెంకన్న, సంపత్,వెంకటేశ్వర్లు,పెద్ది రాజు, మారేష్, తదితరులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమానికి సహకరించిన గరీబుపేట, జడ్పీ హైస్కూల్ హేచ్.ఏం లీల, స్టాఫ్ కీ ప్రత్యకమైన కృతజ్ఞతలు తెలియజేశారు.

## డియంఎప్టి నిధులపై జిల్లా మంత్రులు స్పందించాలి

**–ఈనెల 7న క్యాంపు కార్యాలయాల ముట్టడి**




కొత్తగూడెం సూర్య (మేజర్ న్యూస్) బీ జిల్లా మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్(డిఎంఎఫ్టి) నిధులపై జిల్లా మంత్రులు స్పందించాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా మైనార్టీ నాయకులు మునిర్ పాషా ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.బుధవారం ఆయన సూర్య పత్రికతో మాట్లాడారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలను ఈనెల 7వతేదీ ముట్టడి కార్యక్రమంలో బీర్ఎస్ శ్రేణులు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు..జిల్లాలోని మిగతా క్యాంపు కార్యాలయాలను